# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 71 | మంగళవారం 11-03-2025 | పేజీలు : 12 | వెల-6





ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

ప్రధాన నిందితుడు సుభాష్ శర్మకు మరణశిక్ష

ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా

కోర్టు వద్ద ఉద్రిక్తత

శిక్ష పడిన నిందితుల కుటుంబ సభ్యుల కన్నీరు

2లో

## మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

నారా లోకేశ్ చొరవతో మంగళగిరికి రెండు ఎలక్ట్రిక్ బస్సులు

సీఎస్ఆర్ నిధుల కింద బస్సులు అందించిన మేఘా ఇంజినీరింగ్

ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి



2లో

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పిటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చింది.





# ధి 'వరి'కి నష్టాలే

## ప్రారంభం కాని ప్రభుత్వ కొనుగోలు కేంద్రం

లభించని మద్దతు ధర

వ్యాపారులు, దళారుల దగా

పట్టించుకోని అధికారులు

కనపర్తి ఎత్తిపోతల రైతు కన్నీరు

2లో

విత్తిన నాటి నుంచి చేతికొచ్చేదాకా వ్యయ ప్రయాసల కోర్చి పండించిన పంటను అమ్ముకుందామని చూస్తే ధర లేకుండా పోయింది. ప్రభుత్వం మార్కెట్‌ను పట్టించుకోకపోగా ధాన్యం కొనుగోలు కేంద్రం కూడా ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాత పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం తీరుతో అప్పులు తీర్చుకునేందుకు రైతన్నలు గత్యంతరం లేక దళారులు చెప్పిన ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. వివరాల్లోకెళితే.. మండలంలోని అమ్మనబ్రోలు, వినోదరాయునిపాలెం, దాసరివారిపాలెం, చవటపాలెం, కనపర్తి, మాచవరం, రాపర్ల తదితర గ్రామాలకు చెందిన రైతులు కనపర్తి ఎత్తిపోతల ప?థకం పరిధిలో మాగాణి సాగు చేశారు. ఈ ఏడాది 4 వేల ఎకరాల్లో పంటను వేశారు. వర్షాలు బాగానే కురిసినా గుండ్లకమ్మ డ్యాం నుంచి దిగువన ఉన్న కనపర్తి ఎత్తిపోతల పథకం స్కీంకు సకాలంలో నీరు అందని పరిస్థితి నెలకొంది. చివరి భూముల పరిస్థితి మరీ దారుణం. దీంతో రైతులు భగీర?థ ప్రయత్నాలు చేసి పంటను పండించారు. కానీ అమ్ముకునే సమయానికి ధర లేకుండా పోయింది.

# ఢిల్లీలో దీక్ష చేస్తా!

నాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం



36 సార్లు కాదు 99 సార్లైనా ఢిల్లీ వెళ్తా

**కిషన్ రెడ్డితో చర్చకు రెడీ**

కేంద్రం తెలంగాణకు ఎన్ని నిధులు ఇచ్చింది..? తెలంగాణ కేంద్రానికి పన్నుల రూపంలో ఎంత ఇచ్చిందనే అంశంపై కిషన్ రెడ్డితో చర్చించేందుకు తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిద్ధమని సీఎం అన్నారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ హైదరాబాద్ వచ్చి సమీక్ష చేస్తే సికింద్రాబాద్ లోనే ఉన్న కిషన్ రెడ్డి ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు.

కేంద్రం నుంచి నిధులు రావద్దని బీఆర్ఎస్ చూస్తోంది

రైతులు బాధ పడ్తుండ్రంటే ఆ ముగ్గురు డ్యాన్స్‌లేస్తుండ్రు

కేసీఆర్ ను బండకేసి కొట్టి ఓడించిందే నేను

ఫాంహౌస్‌లో కుసోని మందు తాగడం కేసీఆర్ స్త్రేచరా?

బీఆర్ఎస్‌కు రాష్ట్రంతో సంబంధం లేదు

అందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదు

చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ బ్యూరో పల్లె వెలుగు**

తనకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని, కేంద్రం నిధులు ఇవ్వకుంటే అవసరమైతే ఢిల్లీలో ఆమరణ దీక్షకు సైతం సిద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాను 36 సార్లు ఢిల్లీ వెళ్లానని లెక్కలు వేస్తున్నారని, కేంద్రం నుంచి నిధులు ప్రాజెక్టులు సాధించేందుకు 99 సార్లయినా



# రేవంత్ మాట ఢిల్లీలో చెల్లడం లేదు

15 నెలలైనా మంత్రివర్గ విస్తరణ చేస్తలె

రాష్ట్రంలో విచ్చల విడిగా ఫోన్లు ట్యాప్

## రేవంత్ ఆడించే కీలు బొమ్మలను వదలం

అన్నీ నోట్ చేసుకుంటున్నం.. బద్లా ఉంటది

హైదరాబాద్‌లో టీడీఆర్ భూముల వ్యాపారం

సీఎం ఇన్ సైడర్ ట్రేడింగ్ చేస్తున్నారు

# పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా

## వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం

ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో వర్మకు నిరాశ

వర్మ చాలా సీనియర్ రాజకీయవేత్త అన్న నాదెండ్ల

గత ఎన్నికల్లో పవన్ కు ఎంతో సహకరించారని వెల్లడి

ఆయనంటే తమకు గౌరవం ఉందని స్పష్టీకరణ

వర్మకు చెక్ పెట్టేందుకు దొరబాబును పార్టీలోకి తీసుకున్నారన్న వాదన నిజం కాదని వివరణ

2లో



# చి'వరి'కి నష్టాలే

**ఊసే లేని కొనుగోలు కేంద్రం** అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోకపోవడంతో అన్నదాతకు కన్నీళ్లు మిగులుతున్నాయి. కనపర్తి ఎత్తిపోతల పథకం పరిధిలో ఈ ఏడాది కేఎన్ఎన్1638, 1262, 1271, నెల్లూరు సన్నాలు రకం సాగు చేశారు. ఎకరానికి 40 బస్తాల వరకూ దిగుబడి వచ్చింది. 20 రోజుల నుంచి కోతలు నడుస్తున్నాయి. అయితే వచ్చిన పంటను కల్లాల్లోనే విక్రయించే ప్రయత్నంలో రైతులు ఉన్నారు. ఫిబ్రవరి 15 తర్వాత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్న అధికారులు ఆదిశగా చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. ఇదే అదనుగా దళారులు గద్దల్లా వాలిపోయి తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో వారు చెప్పిన ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నదాతలు వాపోతున్నారు.

**లభించని మద్దతు ధర** 1638 రకం. 76కేజీల బస్తాకు ప్రభుత్వం రూ.2,320 మద్దతు ధర ఇస్తుండగా దళారులు మాత్రం రూ.1,550 కొనుగోలు చేస్తున్నారు. 1262, నెల్లూరు సన్నాలు రకానికి రూ.1,770 మద్దతు ధర ప్రకటించగా వ్యాపారులు రూ.1,400కు మాత్రమే కొంటున్నారు.

ఈ ప్రాంతంలో కోతలు ప్రారంభమైన నాటి నుంచి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ జిల్లా మేనేజర్‌కు విన్నవించినా ఫలితం లేదు. మండల వ్యవసాయాధికారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆ అంశం జిల్లా అధికారుల పరిధిలో ఉందని, తాను ఏం చేయలేనని చేతులెత్తేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి కనపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి వరికి మద్దతు ధర కల్పించాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

# క్షణ క్షణం.. ఉత్కంఠ

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసు తుది తీర్పు సందర్భంగా సోమవారం నల్లగొండ కోర్టు వద్ద క్షణ క్షణం ఉత్కంఠ నెలకొంది. కోర్టు వద్ద నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖరరాజు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. ఎవ్వరినీ కోర్టు సముదాయంలోకి అనుమతించని పోలీసులు కోర్టు వాయిదాలు ఉన్న వారిని మాత్రమే లోనికి పంపారు. పట్టణంతో పాటు మిర్యాలగూడ నుంచి వచ్చిన ప్రజలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, న్యాయవాదులతో కోర్టు ప్రాంగణం కిక్కిరిసిపోయిం ది. మీడియా ప్రతినిధులు సైతం పెద్ద సంఖ్యలో కోర్టు వద్దకు చేరుకోగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు ఉదయం 11.10 గంటలకు నిందితుల్లో ఒకడైన అస్గర్ అలీని నల్లగొండ కోర్టుకు తీసుకువచ్చారు. అనంతరం 11.50 గంటలకు ఈ కేసులో ఏ-2గా ఉన్న సుభాష్ శర్మను కోర్టులో హాజరుపరిచారు. అప్పటికే ఇతర నిందితులు కూడా రాగా, మధ్యాహ్నం సమయంలోగానే న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. జీవిత ఖైదు శిక్ష పడినట్లు తెలియడంతో అక్కడికి వచ్చిన నిందితుల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. కొంత మంది శిక్షపడిన నిందితులకు చిన్న పిల్లలకు ఉండడంతో వారి కుటుంబ సభ్యులు ఉద్వేగానికిగురై కన్నీరు పెట్టుకున్నారు. ఇక కోర్టు తీర్పుతో ప్రణయ్ తల్లిదండ్రులకు కూడా భావోద్వేగానికి గురయ్యారు. హత్యకు గురైన కుమారుడిని గుర్తుచేసుకొని కంటతడి పెట్టుకున్నారు.

# రేపు గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తికి రాక..

### -అన్ని ఏర్పాట్లు పూర్తి
### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కొండపర్తి గ్రామాన్ని సందర్శించి, గవర్నర్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 10 పల్లె వెలుగు.** తాడ్వాయి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత గ్రామం ములుగు జిల్లా, తాడ్వాయి మండలం, కొండపర్తి అనే ఆదివాసి గ్రామం కు నేడు మంగళవారం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్, స్థానిక మంత్రి సీతక్క వస్తుండడంతో కలెక్టర్ దివాకర్ ఆర్ టి ఎస్ సోమవారం కొండపర్తి దత్తత గ్రామాన్ని సందర్శించి, గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించారు. కొండపర్తి గ్రామంలో నిర్మించిన "బహుళ ఉపయోగ భవనము," అంగన్వాడి కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి సంపత్ రావు డిఎస్పి రవీందర్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రేపు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వస్తుండడంతో అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోడ్పాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధంగా విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాటను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మేడారం వెళ్లి అక్కడ కూడా ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో వెంకటేష్, తాడ్వాయి డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి, ఎంపీ ఓ శ్రీధర్ రావు, ఐటిడిఏ ఏఈ రాము, స్థానికులు మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, ఇరుప సునీల్, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు, ములుగు- తాడ్వాయి మండలాల ఎంపీడీవోలు, తాసిల్దార్లు, ఎంపీఓ లు తదితరులు పాల్గొన్నారు.



# 2026 మార్చికి తుడా టవర్స్ నిర్మాణం పూర్తి అవుతుంది. - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.

### తుడా టవర్స్ వేలం కు విశేష స్పందన - ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 10 పల్లె వెలుగు.** తిరుపతి నగరంలోని ఆర్సీ రోడ్డులో నిర్మిస్తున్న తుడా టవర్స్ 2026 మార్చి నాటికి నిర్మాణం పూర్తి చేసి, అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఉదయం తుడా టవర్స్ నిర్మాణ పనులను అధికారులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయల చెరువు రోడ్డులోని అన్నమయ్య కూడలి సమీపంలో 3.60 ఎకరాల్లో తుడా టవర్స్ ను 345 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని అన్నారు. 2026 మార్చికి తుడా టవర్స్ నిర్మాణం పూర్తి చేస్థామని అన్నారు. 245 రెసిడెన్షియల్ ప్లాట్స్ తో పాటు కమర్షియల్ ప్లాట్స్ ను అధునాతన సాంకేతికతో నిర్మిస్తున్నామని అన్నారు. నాణ్యమైన మెటీరియల్ ను వినియోగిస్తున్నామని అన్నారు. తుడా టవర్స్ ప్లాట్స్ వేలం ఈ నెల 8వ తేది ప్రారంభమై 12 వ తేది తో ముగుస్తుందని అన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరిన్ని టవర్స్ నిర్మించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా టవర్స్ ప్లాట్స్ కోసం చేస్తున్న వేలానికి మంచి స్పందన వస్తోందని అన్నారు. ప్రజలు వీక్షించేందుకు వీలుగా మోడల్ ప్లాట్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు. నగరంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునిక్రిష్ణ, కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, నారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, డి.ఈ.రాజు, తదితరులు ఉన్నారు.

# అహోబిలం బ్రహ్మోత్సవాలకు 33 ప్రత్యేక బస్సులు డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు




**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 10 పల్లె వెలుగు.** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల దర్శనార్థం వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ సంస్థ అన్ని ఏర్పాటు చేసినట్లు ఆళ్లగడ్డ డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆళ్లగడ్డ డిపో నుండి ఈనెల 13 నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. మొత్తం 33 బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పొన్న చెట్టు... శరభ వాహనంపై ఊరేగిన అహోబిలేసుడు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 10 పల్లె వెలుగు.** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఎగువ అహోబిలం క్షేత్రంలో శ్రీ జ్వాలా నరసింహస్వామి పొన్న చెట్టు వాహన ఉత్సవాన్ని నిర్వహించారు. పోన్న చెట్టు వాహనం కింద స్వామి వారి ఉత్సవ మూర్తిని కొలువు తెరిచి మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఇదిలా ఉండగా దిగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శరభ వాహనం అలంకారాన్ని నిర్వహించారు. ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారిని శరభ వాహనంపై ఉంచి ఆలయం ఆడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. అహోబిలంలో వైభవంగా గ్రామోత్సవం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం దిగువ అహోబిలంలో శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారు మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు కాశిరెడ్డి నాయన ఆశ్రమం రోడ్డు లోని వేద పాఠశాల పూజారుల గృహాలకు కూడా శ్రీ నరసింహ స్వామి వారి పల్లకి చేరుకుంది అహోబిలం దేవస్థానం అర్చకులు కందాలం పని రాఘవాచార్యులు ఇంటికి కూడా స్వామి పలికి చేరుకోగానే రాఘవ దంపతులు బంధుమిత్రులు పల్లకికి ఎదురేగి వెళ్లి ఘన స్వాగతం పలికారు దేవస్థానం ప్రధాన అర్చకులు క్రీడాంబి వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 10 పల్లె వెలుగు.** ఆళ్లగడ్డ మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదుగురు లబ్ధిదారులు భూమి సమస్యలు, ఆన్లైన్ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. నంద్యాల కలెక్టర్ రాజకుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 50 వినతులు.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 10 పల్లె వెలుగు.** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 50 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 10 మంది తమ సమస్యలు తెలుపగా, 40 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వార్డుల, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చేపల మార్కెట్ వద్ద వ్యర్థాలు కాలువల్లో వేయడం వలన దుర్గంధం వస్తోంది పరిష్కరించాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ ఎస్.కే.బాబు కోరారు, తొండమాన్ చక్రవర్తి మార్గంలో కాలువలు లేనందున మురుగు నీరు ఇండ్లలోనికి వస్తున్నాయి పరిష్కరించాలని, పశుపర్తి సూపర్ మార్కెట్ వద్ద బోరు మరమ్మత్తులు చేయాలని, యుడిఎస్ సమస్య పరిష్కరించాలని, నగరపాలక సంస్థ ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న నా భర్త మృతించాడని, తనకు జీవనోపాధి కల్పించాలని, టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇంటి పైన వాలిన చెట్టును తొలగించాలని, నీటి కొళాయి పన్ను ఎక్కువ వస్తోంది సరిచేయాలని, సంజీవయ్య నగర్లో రాకపోకల కోసం ఉన్న దారి ఆక్రమించారు శరచేయాలని, అన్నమయ్య నగర్, గోవింద నగర్ వద్ద ఆలయ నిర్మాణం పేరుతో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి



**కడప, చీఫ్ బ్యూరో మార్చి, 10 : పల్లె వెలుగు.** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. కాశీనాయన మండలం వారికుంట్ల గ్రామానికి చెందిన పి. నాగమ్మ సర్వే నెం. 140లో 0.40 సెంట్లు స్థలం కలదని, అందులో తన ఇంటి స్థలం కు సర్వే చేయించి హద్దులు చూపే వరకు పక్కవారు నిర్మాణం నిలుపుదల చేయించాలని అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, డీఆర్డీఏ, మెప్మా పిడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు... పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో సింగిల్ ఛార్జింగ్ తో 150 కి.మీ. వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ (%జున్రూ%), రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ (%ఋూ%), రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ (%ూూూ%) వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ %ఒ% మేనేజింగ్ డైరెక్టర్ %ఖ.ం%. ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ. కోటిరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా

పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ టికెట్ దక్కకపోవడం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వర్మ గారు చాలా సీనియర్ రాజకీయవేత్త అని వెల్లడించారు. ఆయన కూడా సుదీర్ఘమైన రాజకీయ ప్రయాణం చేశారని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడిన విషయం మనందరం చూశామని వివరించారు. అయితే, పదవులు ఎవరికి కేటాయిస్తారనేది ఆయా పార్టీల అధిష్ఠానాలు నిర్ణయం తీసుకుంటాయని నాదెండ్ల స్పష్టం చేశారు. వర్మ విషయం కూడా టీడీపీ అంతర్గత వ్యవహారమని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఆయన పవన్ కల్యాణ్ కు ఎంతో సహకరించారని... ఆయనపై తమకు గౌరవం ఉందని, ఆయనకు సముచిత గౌరవం దక్కాలని కోరుకుంటున్నామని తెలిపారు. పవన్ కల్యాణ్ కూడా... అవకాశం ఉంటే తాను పదవి తీసుకోకుండా ఇతరులకు పదవిని ఇచ్చే వ్యక్తి అని నాదెండ్ల కొనియాడారు. ఇక పెండెం దొరబాబు ఇటీవల జనసేనలో చేరడంపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు నాదెండ్ల ఆసక్తికర సమాధానం ఇచ్చారు. వర్మకు చెక్ పెట్టడానికే దొరబాబును పార్టీలోకి ఆహ్వానించారా? అని ఆ రిపోర్టర్ ప్రశ్నించగా... అలాంటిదేమీ లేదని నాదెండ్ల మనోహర్ బదులిచ్చారు. "దొరబాబు గారు ఎన్నికల ముందే పార్టీలోకి వద్దామని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల రాలేకపోయారు. ఆయన మా కుటుంబంలో ఒకరిగా ఉండే వ్యక్తి... ఎంతో సౌమ్యుడు.... అటువంటి ఆలోచనలేవీ లేవు... చెక్ పెట్టాల్సినంత అవసరం ఏముంది? ఇది పవన్ కల్యాణ్ గారి నియోజకవర్గం... ఇక్కడ ఎవరికి చెక్ పెడతామండీ? కంప్లీట్ గా పిఠాపురం అనేది పవన్ కల్యాణ్ అడ్డా... ఇక దాని గురించి ఆలోచించాల్సిన అవసరంలేదు" అని నాదెండ్ల వివరించారు.

# ఘనంగా సావిత్రి భాయ్ పూలె వర్ధంతి



**మల్కాజ్గిరి పల్లె వెలుగు. మార్చి 10:** సావిత్రి భాయ్ పూలె వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా మల్కాజ్గిరి ఆధ్వర్యంలో, మల్కాజ్గిరి గౌతమ్ నగర్ 141 డివిజన్ లో ఉన్న సావిత్రిబాయి పులే విగ్రహానికి పూలమాలతో నివాళి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మరియు ఓబిసి మరియు వివిధ మోర్చాలో ఉన్న నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: పీ. కిరణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్, వికె మహేష్ , కార్పొరేటర్ శ్రవణ్, శ్రీనివాస్ ముదిరాజ్, బాలచందర్ గౌడ్, గణ, విటోబా, వెంకటేష్ , మహాశెట్టి అనిల్, రాకేష్ ,గణేష్ ప్రకాష్ , వెంకట కిషోర్, సువ్వి శ్రీనివాస్ గౌడ్, బాలసుబ్రమణ్యం, బలరాం, జగదీష్ , ధనుంజయ్ , సంతోష్ , వెంకటేష్ ముదిరాజ్, శ్రీనివాస్, వేణు

# మొట్టమొదటి పంతులమ్మకు డ్వాక్రా మహిళల నివాళులు...



**మల్కాజిగిరి పల్లె వెలుగు. మార్చ్10:** చదువుల తల్లి మొట్టమొదటి పంతులమ్మ సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా, సోమవారం డ్వాక్రా సంఘాల మహిళల ఆధ్వర్యంలో, మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ లోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాల ప్రతినిధి ఇంద్ర ప్రియదర్శిని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు కోసం సావిత్రిబాయి పూలే చేసిన త్యాగం వెలకట్టలేనిదని, ప్రతి అమ్మాయి మహిళ చదువుకోడానికి మూల కారణమైన సావిత్రిబాయి పూలేని గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి మహిళ పైన ఉందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్, రాజు, చక్రవర్తి, దాస్, మణి, డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్స్ ఇందిరా ప్రియదర్శిని, భవాని, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేయండి.



### ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి భారీ ఎత్తున తరలి రావాలని జనసైనికులకు పిలుపు.

### వైసిపి నాయకులు వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సహించబోమని హెచ్చరిక

### వైఎస్ఆర్సిపి 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్ళండి లేదా పదవికి రాజీనామా చేయండి.

### జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు

**కర్నూలు పల్లె వెలుగు...**

ఈనెల 14వ తేదీన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్నూల్ నగరం స్థానిక బిర్లా కాంపౌండ్ జనసేన కార్యాలయంలోని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ సభ పిఠాపురంలోని పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నామని ఇప్పటికే ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశం మేరకు సన్నాహక సమావేశాలు నిర్వహించామన్నారు. ఈ సమావేశాలలో 14 నియోజకవర్గాల సమన్వయకర్తలు, మండల అధ్యక్షులకు విధి విధానాలు తెలియజేసి పెద్ద ఎత్తున తరలి వచ్చి దేశం మొత్తం పిఠాపురం వైపు చూసేలా ఈ సభ ఉండబోతుందని ప్రతి ఒక్క జన సైనికుడు ఆవిర్భావ సభకు




విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం తో రాష్ట్ర ముందుకు దూసుకెళ్తుందని ప్రజలు ప్రతి ఒక్కటి గమనిస్తున్నారని 2019 వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో కొంతమంది వైఎస్ఆర్సిపి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగతంగా దూషిస్తూ మాట్లాడిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వైయస్సార్సీపి నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి 11 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీకి వెళ్లలేని మీరు కూడా పవన్ కళ్యాణ్ స్థాయి గురించి మాట్లాడడం సరికాదని అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడాలని లేదంటే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, %ాదీఎ% సుబ్బయ్య, వై బజారి, షబ్బీర్, సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ల కాలం ఒకేలా ఉండదు అది గుర్తు పెట్టుకుని నడుచుకోండి..




### పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**కర్నూలు పల్లె వెలుగు......**కర్నూలు జిల్లా కారాగారము నందు సినీనటుడు "పోసాని కృష్ణమురళి తో మూలాకత్ అయ్యి పరామర్శించిన నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి లోకేష్ లను దుర్భాషలాడారన్న అభియోగాలపై ఆదోని మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆయనపై కేసు నమోదు అయింది ఈ కేసుకు సంబంధించి ఈ నెల 5న రిమాండ్ పై ఆయన్ను కర్నూలు జిల్లా కారాగారానికి తరలించారు.... ఈరోజు కర్నూలు జిల్లా కారాగారం నందు పోసాని కృష్ణ మురళి తో మూలకత్ అయ్యి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి

వైఎస్సా ర్ సిపి నాయకుల మీద కక్ష్యసాధింపులు కొనసాగుతున్నాయి.. వైఎస్సార్ సిపి నాయకులు ఏమి మాట్లాడిన అక్రమ కేసులు పెడుతున్నారు , అదే టిడిపి నాయకులు మాట్లాడితే మాత్రం కేసులు పెట్టరా..చట్టం అనేది



ఎవరి సొత్తు కాదు అందరికీ సమానంగా ఉండాలి.ఎల్ల కాలం ఒకేలా ఉండదు అది గుర్తు పెట్టుకుని నడుచుకోండి.. పోసాని కృష్ణ మురళీ పై అక్రమ కేసు పెట్టి కక్షపూరితంగా ఆయనను ఇన్ని మార్లు ఇబ్బంది పెట్టడం సరికాదు అని వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు...

# గ్రామీణ ప్రాంత ప్రజలకు కష్టతరం అవుతున్న రైలు ప్రయాణం

### నంద్యాల - రేణిగుంట రైలు పాత సమయానికే నడపాలి

**రుద్రవరం ప్రతినిధి మార్చి 10 పల్లె వెలుగు.** రుద్రవరం గ్రామీణ ప్రాంత ప్రజలు నంద్యాల రైల్వే స్టేషన్ ను ఆధారం చేసుకొని ట్రైన్ ప్రయాణం సాగిస్తున్నారు . తిరుపతి/రేణిగుంట,కడప,ప్రొద్దుటూరు, వైపు వెళ్ళు ప్రయాణికులు నంద్యాల – రేణిగుంట డెమో (17211) ట్రైన్ లో ప్రయాణిస్తున్నారు. ప్రస్తుతం ఆ ట్రైన్ టైం టేబుల్ ను మార్పు చేశారు. ఉదయం (6:00 గంటలకు) ముందుకు సవరించారు . పాత టైం టేబుల్ (ఉదయం 6:30 గంటలకు ) వుండేది . పాత టైం టేబుల్ గ్రామీణ ప్రాంత ప్రజలకు అనుకూలంగా వుండేది. ఎందుకంటే నంద్యాల చుట్టూ వున్న ప్రజలు తెల్లవారు జామునలేచి స్టేషన్ కు చేరుకోవటం ఇబ్బందికరం .మహిళలు, చిన్నపిల్లలు,సీనియర్ సిటిజన్స్ ,ఇలా అందరూ ప్రయాణికులు ఇబ్బందులు పడే అవకాశం వుంది .

ఈ ట్రైన్ ప్రారంబ సమయం నంద్యాల లో 6:30 – 7:00 గంటలకు ఉంచేలా,రిటర్న్ లో రాత్రి 7:30 –8:00 గంటలకు చేరుకొనే లాగ సవరించాలని రైల్వే అధికారులను గ్రామీణ ప్రాంత ప్రజలు కోరారు. నంద్యాల నుంచి రేణిగుంట కు బస్ లో 500 రూపాయలు టికెట్ అవుతుంది . ట్రైన్ లో టికెట్ 100 రూపాయలు అవుతుంది పేద ,బలహీన వర్గాలవారికి ట్రైన్ ప్రయాణం ముఖ్యమైంది నంద్యాల – డోన్ – కర్నూలు డెమో ట్రైన్ (77210)టైం టేబుల్ కూడా మార్పు చేయవలసిన అవసరం వుంది. ప్రస్తుతం నంద్యాల లో ప్రారంభ సమయం ఉదయం 6:15 గంటలకు మార్పు చేయవలసిన సమయం ఉదయం 6:30–7:00 గంటలకు రిటర్న్ లో నంద్యాల కు చేరుకొను




సమయం రాత్రి 7:30 –8:00 గంటలకు వుండేలా మార్పు చేస్తే గ్రామీణ ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ రెండు ట్రైన్ లు తెల్లవారక ముందే నంద్యాల నుంచి ప్రారంభం అయ్యి రాత్రి నంద్యాలకు ఆలస్యంగా చేరుకుంటున్నాయి. ఈ సమయాలను మార్పు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైల్వే ఉన్నత అధికారులను గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రైతు టి రామచంద్రుడు.



**రుద్రవరం ప్రతినిధి మార్చి 10 పల్లె వెలుగు** మండలంలోని ఉపాధి హామీ పథకం క్రింద పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు డిమాండ్ చేశారు. సోమవారం చిన్న కంబలూరు గ్రామంలో జరిగిన ఉపాధి హామీ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి కూలీలు వేతనాలు రాక చాలా ఇబ్బంది పడుతున్నారని, వంద రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు కల్పించాలని, వేసవి కాలం అలవెన్సులు, ప్లే స్లిప్పులు, వలస కార్మికులకు ఉచిత రవాణా బియ్యం గ్యాస్ బండ సౌకర్యాలు కల్పించాలన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుకూలంగా ఉపాధి హామీ రేట్లు పెంచాలని పని దినాల సంఖ్య పెంచాలని ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలకు 25 లక్షలు చెల్లించాలని, భూమిలేని పేదవాళ్లకు భూమి ఇవ్వాలని ప్రతి గ్రామంలో ఇల్లు నిర్మించుకొనుటకు ప్రభుత్వము 6 లక్షలు రూపాయలు ఇవ్వాలని, దళితులకు గ్రామీణ ప్రాంతాల్లో దళితులకు స్మశానవాటిక స్థలాలు కేటించాలని ఉపాధిమీలకు పారితోషికం ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో మార్చి 12వ తేదీన విజయవాడ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నా లో కూలీలందరూ పాల్గొనాలని ఆయన కోరారు.



## ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన కూరగాయలు, ఆకు కూరలతో నే ఆరోగ్యం పదిలం.




**రుద్రవరం ప్రతినిధి మార్చి 10 పల్లె వెలుగు** పకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఆకు కూరలు మరియు కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ ఎం సి ఆర్ పి శివశంకర్, సి డి ఎఫ్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఆకు కూరలు, కూరగాయల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఆకు కూరలు, కూరగాయలను వివిధ శాఖలకు చెందిన అధికారులు కొనుగోలు చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని నరసాపురం , మందలూరు గ్రామాలలో యూనిట్ ఏర్పాటు చేసి అన్ని రకాల ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండిస్తున్నామన్నారు. పకృతి వ్యవసాయం పద్ధతులతో పండించిన పంటలు ఆకు కూరగాయలు తినడం వల్ల మనుషుల ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయన్నారు. పకృతి వ్యవసాయ పద్ధతులు రైతులు పాటించడం వల్ల వాతావరణంలో కాలుష్యము తగ్గిస్తుంది అన్నారు. భూమి సారవంతమవుతుందన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. ఏటీఎం మోడల్ వల్ల రైతులకు నిరంతర ఆదాయము వస్తుందన్నారు. అందువల్ల రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు నరసింహ, దస్తగిరి రెడ్డి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడలో కన్నతల్లిని హత్య చేసిన కసాయి కొడుకు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 10 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండల కేంద్రం లో సోమవారం దారుణం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. తల్లి పుల్లమ్మను (55) కొడుకు గురవయ్య తలపై కర్రతో కొట్టి హత్య చేశాడు. చెడు వ్యసనాలకు బానిసగా మారిన గురువయ్య తాగుడు కోసం డబ్బులు అడగడంతో పుల్లమ్మ ఇవ్వలేదు. ఆవేశంతో కర్రతో తలపై కొట్టాడు. తీవ్ర రక్తస్రావమైన పుల్లమ్మను ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా మృతి చెందింది. ఉయ్యాలవాడ పోలీసులు కేసు నమోదు చేశారు.

# రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు 10 వేల కోట్ల రూపాయల కేటాయించాలి.




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 10** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయింది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఫిబ్రవరి 28వ తేదీ నాడు 2025..26 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం జరిగింది అని ఎమ్మిగనూరు సోమప్ప కూడినందు ధర్నా కార్యక్రమం చేపట్టారు ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువ గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేసి కరువు వలసలు నివారిస్తామని ఆమె ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారు. సాగునీటి ప్రాజెక్టుకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా నిధులు కేటాయించకుండా ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారు.జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా కరువు కాటకాలకు నిలయంగా మారి సాగునీరు,త్రాగునీరు దొరకక ప్రజలు అలమటిస్తున్నారనీ ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే తెలిపిన నివేదికలో రాష్ట్రంలోనే అత్యధికంగా పేదరికం ఉన్న జిల్లాగా నమోదు కావడం చాలా ప్రమాదకరం, ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో కర్నూలు జిల్లా అభివృద్ధికి,సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, ఎల్ ఎల్ సి హెచ్ ఎల్ సి కాలువ లకు, జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అధిక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరంఉందనీ. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు ప్రజలకు త్రాగు నీరు లభిస్తుంది.బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు జిల్లా సమగ్ర అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువ ఎల్.ఎల్.సి కి కేవలం 30 కోట్లు విదిల్చి చి చేతులు దులుపుకోవడం చాలా అన్యాయం,కే.సీ.కెనాల్ ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు, కర్నూలు నగరానికి త్రాగునీరు అందించాల్సిన గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు బడ్జెట్లో గుండు సున్న చుట్టారు.దీని కారణంగా రాబోయే కాలంలో జిల్లా మరింత వెనుకబాటుకు గురవుతుంది. బడ్జెట్ సమావేశాలలో సవరణలు చేసి జిల్లా అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, నూతన పరిశ్రమలు ఏర్పాటుకు నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## టెన్త్ విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం



**నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు** :ఈ నెల మార్చి 17 తేదీ 2025 నుంచి ఏప్రిల్ 01 2025 వ తేదీ వరకు టెన్త్ పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో డిపో మేనేజర్ ఎ. గంగాధర రావు సిబ్బందికి పలు సూచనలు చేశారు. టెన్త్ విద్యార్థుల వద్ద బస్ పాస్ లేకపోయినా హాల్ టికెట్ చూసి పల్లె వెలుగు/ అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో విద్యార్థుల నివాస గృహం నుంచి పరీక్షా హాల్ వరకు ఉచిత ప్రయాణం చేయు లాగున ఎక్కించుకోవాలని , పబ్లిక్ హాలిడే రోజుల్లోనూ పరీక్షలు ఉంటే అనుమతించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ



**రుద్రవరం ప్రతినిధి మార్చి 10 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు సరస్వతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితుడు వారణాసి గోపి శర్మ విద్యార్థుల తాలూకా పెన్నులు, హాల్ టికెట్లను సరస్వతి అమ్మవారి దగ్గర ఉంచి పూజలు నిర్వహించారు. విద్యార్థులకు అమ్మవారి విశిష్టతను తెలుపుతూ జ్ఞానం, సంగీతం, అభ్యాసం, కళలకు దేవత అయిన సరస్వతి దేవిని ఆరాధించే పండుగ సరస్వతి పూజ అని, పుస్తకాలు, సంగీత వాయిద్యాలు లేదా ఖాతా పుస్తకాలను సరస్వతి దేవి ముందు ఉంచి పూజిచడం శుభ సూచకం అని, కావున విద్యార్థులు ప్రతి సంవత్సరం మన పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించుకుని పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తున్న సత్య సాయి జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి( సత్య సాయిజిల్లా ) మార్చ్ 10 పల్లె వెలుగు** సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని %ా. +.=.ా%. అమల లో భాగంగా సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారంలోని వేదిక కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ 'చేతన్ ' ప్రజల దగ్గర్నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తానే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ వో విజయ సారథి, సువర్ణ పాల్గొన్నారు.



# కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికై అధిక నిధులు కేటాయించాలి.

**కర్నూలు జిల్లాకు రాష్ట్ర బడ్జెట్లో అరకొర నిధులు కేటాయింపు పై నిరసన.**

**జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి....... సిపిఐ డిమాండ్**

దేవనకొండ:- ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు కేటాయించిన అరకొర నిధుల కేటాయింపు వల్ల జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్.నరసరావు ఆరోపించారు. సోమవారం సిపిఐ జిల్లా సమితి పిలుపులో భాగంగా దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల నాయకులు బి.యెస్.అబ్బాస్ అధ్యక్షతన నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయిందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో 2025..26 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు, గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేసి కరువు, వలసలు నివారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారని పేర్కొన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా నిధులు కేటాయించకుండా ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు.జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా కరువు కాటకాలకు నిలయంగా మారి సాగునీరు,త్రాగునీరు దొరకక ప్రజలు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే తెలిపిన నివేదికలో రాష్ట్రంలోనే అత్యధికంగా పేదరికం ఉన్న జిల్లాగా కర్నూలు జిల్లా నమోదు కావడం చాలా ప్రమాదకరంగా ఉందన్నారు.ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో కర్నూలు జిల్లా అభివృద్ధికి,సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డిఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, ఎల్ ఎల్ సి, హెచ్ ఎల్ సి కాలువలకు , జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అధిక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరంఉందన్నారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు ప్రజలకు త్రాగు నీరు లభిస్తుందన్నారు. బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు జిల్లా సమగ్ర




అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, ఎల్.ఎల్.సి కి కేవలం 30 కోట్లు విదిల్చి చేతులు దులుపుకోవడం చాలా అన్యాయమన్నారు. కే.సీ. కెనాల్ ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు, కర్నూలు నగరానికి త్రాగునీరు అందించాల్సిన గుండ్రేవుల రిజర్వాయర్ కు బడ్జెట్లో గుండు సున్న చుట్టారని తెలిపారు.దీని కారణంగా రాబోయే కాలంలో జిల్లా మరింత వెనుకబాటుకు గురవుతుందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో సవరణలు చేసి జిల్లా అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, నూతన పరిశ్రమలు ఏర్పాటుకు నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ, మండల నాయకులు వీరాంజనేయులు, మహబూబ్ బాషా, కోదండ, శంకర్, రహమతుల్లా, శేఖర్, విజయ్, రామాంజనేయులు, దస్తగిరి, భాస్కర్, వీరేష్, కోదండ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మహా శక్తివంతులు



బేతంచెర్ల మార్చి 10 పల్లె వెలుగు విశ్వవ్యాప్తంగా వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి, వారిని గౌరవించడం కోసమే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారని, మహిళలు బహుముఖ నైపుణ్యాలు గల మహా శక్తీవంతులు అని ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి రెడ్డి అన్నారు. గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ఫర్హాత్ జహాన్, నసీమ్ మరియు వరలక్ష్మి లను శాలువా మరియు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ కుటుంబంలో, సమాజంలో మహిళల పాత్ర గురించి, మహిళా ఔన్నత్యాన్ని, మహిళా శక్తిని గురించి చక్కగా వివరించారు. మన పాఠశాల ఉపాధ్యాయినులాగే, విద్యార్థులు కూడా బాగా రాణి0చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు శివ కుమార స్వామి, మురళి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రికలు ఆవిష్కరణ



సంగం మార్చి 10 పల్లె వెలుగు : సంగం గ్రామం బస్టాండ్ సెంటర్ లో సోమవారం నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు మావిళ్ల ఆనంద్ రావు, తోట భాస్కర్, గుమ్మాలపాటి మదన్ ఆధ్వర్యంలో ఆవిర్భవ దినోత్సవం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈనెల 14తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కాగా నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. వారు మాట్లాడుతూ జనసేన పార్టీ గత 13 సంవత్సరము ల నుండి దశాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఒడిదుడుకుల, అవమానాలు తర్వాత కూటమి అధికార భాగస్వామ్యంతో పండగ వాతావరణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఆత్మకూరు నియోజకవర్గ సంగం మండలం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగం మండల జనసేన పార్టీ నాయకులు, అభిమానం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




కర్నూలు పల్లె వెలుగు .... ఈరోజు ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం గోనెగండ్ల మండల జనరల్ బాడీ సమావేశం మండల నాయకులు శివరాముడు అధ్యక్షతన జరిగింది.ముందుగా సామాజిక సంస్కర్త మొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సి గురుశేఖర్,గౌరవ అధ్యక్షులు సి. హనుమంతు,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రజక రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది కార్పొరేషన్ కు 1000 కోట్లు నిధులు కేటాయించి రజకులకు బీసీ కార్పొరేషన్ ద్వారా సొసైటీలు ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వాలని అదేవిధంగా ప్రతి గ్రామానికి ధోబి ఘాట్లు ఏర్పాటు చేయాలని అన్నారు జీవో నెంబర్ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు భర్తీ చేసి రజక కుటుంబంలో ఉన్న యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని మోడ్రన్ దోబీ ఘాట్స్ ఏర్పాటు చేయాలని అలాగే రాష్ట్రంలో రజకులపై దాడులు సాంఘిక బహిష్కరణలు జరుగుతూ ఉన్నాయి. వీటిని అరికట్టడానికి రజకులకు ఎస్సీ, ఎస్టీ తరహాలో రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని వారు అన్నారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కౌసల్య విశ్వకర్మ ద్వారా రజకులకు జిల్లాలో దాదాపు 5వేల మందికి వారం రోజులు పాటు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఆ ట్రైనింగ్లో రోజుకు 500 చొప్పున వారం రోజులపాటు నాలుగు వేల రూపాయలు మీ అకౌంట్ లో జమ చేస్తామని అన్నారు ట్రైనింగ్ 5 నెలల అయినప్పటికీ అకౌంట్లో జమ కాలేదు కావున ట్రైనింగ్ పోయిన వారందరికీ 4000 రూపాయలు జమ చేయాలని అదేవిధంగా 15 వేల రూపాయలు కిట్టు అందించాలని బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం రుణం అందిస్తామని చెప్పింది రుణాలు అందించాలని వారు కోరారు. అదేవిధంగా సంఘం ఆరవ జిల్లా మహాసభలు ఈనెల 22వ తారీకు కోడుమూరు లో



జరిగే మహాసభకు గోనెగండ్ల మండలంలో ఉండే రజక వృత్తిదారులు మేధావులు ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, శేఖర్, ఉరుకుందు, రాజేష్, వెంకటేశ్వర్లు, మధు, నరసింహులు, వాసు, నరసన్న, గుంటేప్ప, తదితరులు పాల్గొన్నారు. లిసమావేశం అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కులుమాల నరసింహులు అధ్యక్షులుగా డాక్టర్ శివరాముడు ఉపాధ్యక్షుడుగా వాసు శేఖర్ రాజేష్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు సహకార దర్శులుగా నరసింహులు మధు నరసన్న మరియు 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది

## రెవెన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్ డే..



మద్రిపాడు మార్చి 10 పల్లె వెలుగు : మద్రిపాడు మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నాడు గ్రీవెన్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు రైతులు తమ యొక్క సమస్యలను ఆయా స్థాయి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాగా అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తామని వారు తెలిపారు.ఈ గ్రీవెన్స్ డే లో అధికారులు ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్,అగ్రికల్చర్ ఏవో రామ్మోహన్, హౌసింగ్ ఏఈ రవికుమార్, ఏపీఓ వెంకటరమణ, ఇరిగేషన్ ఏఈ సురేష్ బాబు,ఆర్ అండ్ బి ఏఈ ఫయాజ్, ఏపిఎం బుజ్జమ్మ మరియు మండల సంబంధిత అధికారులుపలువురు పాల్గొన్నారు.

# అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి



**పీజీఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను వెంటనే పోర్టల్ లో నమోదు చేయండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు పల్లె వెలుగు .అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన వినతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం వచ్చిన అర్జీలను వెంటనే పోర్టల్ లో రిజిస్టర్ చేయమని చెప్పినప్పటికీ, ఇంకా కొన్ని మండలాల్లో నమోదులో జీరో ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..అర్జీలు వచ్చిన వెంటనే పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అర్జీలను నాణ్యతగా, అర్జీ దారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అర్జీలను క్లోజ్ చేసేటపుడు వ్యక్తిగతంగా అర్జీదారులతో మాట్లాడి, అర్జీలకు పరిష్కారం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్ఓడీలు/ఆర్డిఓలు/ తహశీల్దార్లు/ఎంపిడిఓలు సిఎంఓ ఫిర్యాదుల విషయంలో కూడా పౌరులను సంప్రదించకుండా ఫిర్యాదులను పరిష్కరిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.. ఫిర్యాదులను పరిష్కారం చేసే సమయంలో అధికారులు అర్జీదారునితో ఖచ్చితంగా మాట్లాడి, వారికి ఎండార్స్మెంట్ అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీల ఎండార్స్మెంట్ ను ఆడిట్ చేయడంలో కూడా వెనుకబడి ఉన్నారని, ఆడిట్ చేయడంలో పురోగతి చూపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సీఎంఓ గ్రీవెన్స్ కి సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 18, పత్తికొండ ఆర్డిఓ వద్ద 14, కర్నూల్ ఆర్డిఓ వద్ద 16, ఏడి సర్వే



వద్ద 2, పోలీసు శాఖలో 2, దేవాదాయ శాఖ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిపిఓ, కర్నూలు డిఎస్పి, ఏపీఎమ్ఎస్ఐడిసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్, ఏపీఐఐసి జెడ్ఎం లో వద్ద ఒక్కొక్క అర్జీ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని గడువు లోపు, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య రెవెన్యూ శాఖలో అర్జీలను గడువు లోపు త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రాకుండా చూడాలి

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 13 వినతులు**

కర్నూలు పల్లె వెలుగు.. వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు కమిషనర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. గౌలిగేరి నందు తాగునీటి పైప్లైన్ లీకేజీ కారణంగా నీరు వృథాగా పోతున్నాయని, తద్వారా తమకు నీరు సక్రమంగా రావడం లేదని స్థానికులు డి.నారయ్య ఫిర్యాదు చేశారు 2. బాబా బృందావన్ నగర్ నందు తాగునీటి సరఫరా సక్రమంగా లేక ఇబ్బందిగా ఉందని స్థానికులు యస్.వి. సుబ్బయ్య, యస్.సుబ్బమ్మ విన్నవించారు. ఇలాంటి సమస్యనే తమ కాలనీ రాజీవ్ నగర్లో ఉందని యం.మల్లికార్జున అర్జీ ఇచ్చారు 3. స్టాంటన్పురం నందు బైరెడ్డి ఫంక్షన్ హాలు పక్కన ప్రధాన రహదారి నుండి మ్యాప్లీ హెూమ్స్ వరకు సిసి రహదారి నిర్మించాలని స్థానికులు డి.విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. 4. నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ నుండి జోహరపురం కే.సి. కెనాల్ వెళ్ళు 100 అడుగుల రహదారిని కొందరు అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, సర్వే చేసి వాటిని కాపాడాలని, అక్కడ వెంటనే రహదారి నిర్మించాలని నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, రాంప్రియ నగర్, యాగంటిశ్వర కాలనీ వాసులు అభ్యర్థించారు.

5. మహావీర్ కాలనీ నందు వాహనాల వాటర్ సర్వీసింగ్ నీరు ఓ గుంతలో నిల్వ అవుతున్నాయని, అందులో పందులు స్వైర్య విహారం చేస్తున్నాయని, అక్కడ సిసి డ్రైనేజీ కాలువ నిర్మించాలని, అలాగే వీధి దీపాలు వెలగటం లేదని స్థానికులు మహేష్, పవన్ విన్నవించారు.



# సిపిఎం నాయకత్వంలో ఇళ్ల స్థలాల కై కర్నూలు కలెక్టరేట్ ను ముట్టడించిన పేదలు



**15 రోజుల్లో తేల్చి స్థలాలు ఇవ్వకపోతే పేదలతో మేమే గుడిసెలేస్తాం.**

**డి గౌస్ దేశాయి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి**

కర్నూలు పల్లె వెలుగు .కర్నూలు కార్పొరేషన్ పరిధిలో బాడుగ ఇళ్లల్లో నివాసం ఉన్న వేలాది మంది పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో పాలక ప్రభుత్వాలు అన్ని విఫలమయ్యాయని, ఇళ్ల స్థలాల సమస్యను 15 రోజుల్లో తేల్చి, స్థలాలు చూపకపోతే మేమే పేదలతో గుడిసెలు వేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి హెచ్చరించారు. సోమవారం సిపిఎం నాయకత్వంలో ఇళ్ల స్థలాల కై కర్నూలు కలెక్టరేట్ ను పేదలు ముట్టడించారు. ఎర్రని ఎండను సైతం లెక్కచేయకుండా నాలుగు గంటల పాటు మాకు స్థలాలు చూపండి అంటూ కర్నూలు కలెక్టరేట్ ముందు పేదలు బైఠాయించారు. పెద్దలు ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసుకుంటున్నా గుడ్లప్పగించి చూస్తున్న అధికారులు, పేదలు ప్రభుత్వ భూమిలో ఉండేందుకు ఇండ్లేసుకుంటామంటే స్పందించరు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన వద్దకు అధికారులు ఎంత సేపటికి రాకపోవడంతో గేట్లెక్కి మేమే లోపలికి వస్తామంటూ దూసుకుపోయారు. పోలీసులు జోక్యం చేసుకొని జిల్లా రెవెన్యూ అధికారిని పిలిపించి సమస్యను సద్దుమణిగించారు. కర్నూలు కల్లూరు మండలాల పరిధిలో అన్యాక్రాంతమవుతున్న భూములకు సంబంధించిన వివరాలను డి ఆర్ వో కు తెలియజేయడంతో పాటు, సర్వే నెంబర్ 70/2బి లో ఉన్న 16.85 ఎకరాలు, సర్వే నెంబర్ 68 లో ఉన్న 12.75 ఎకరాల భూమిలో పేదలకు లేఅవుట్ వేసి వెంటనే స్థలాలు ఇవ్వాలని తెలియజేశారు. సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన మహాధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి నిర్మల, యం డి ఆనంద్ బాబు, పిఎస్ రాధాకృష్ణ, టి రాముడు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంలో పాలకులు ఎవరైనా సరే పూర్తిగా విఫలమయ్యారన్నారు. లక్షల కోట్ల రూపాయలను తగలబెడుతూ ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకుండా చేస్తున్నారన్నారు. పాలకులు మారినప్పుడల్లా ఇండ్ల పేరుతో తమ సొంత మార్కును చూపించుకోవడం కోసం ఆరాటం తప్ప, ప్రజలకు ఆవాసాలు మాత్రం దక్కలేదన్నారు. 2007లో శాసనసభ్యులుగా ఉన్న ఎం ఏ గఫూర్ చొరవతో రాష్ట్రంలో ఏ జిల్లాకు లేనన్ని ఇంటి స్థలాలను కర్నూలు నగరానికి కేటాయింప చేయించుకున్నా.. ఆ తర్వాత వచ్చిన పాలకులు వాటిని పేదలకు నివాసయోగ్యాలుగా మార్చడంలో విఫలం చెందారన్నారు. జగన్నాథ గట్టులో 8,000 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తే, వాటికి నిధులు మంజూరు చేయకుండా,



సౌకర్యాలు కల్పించకుండా పాడుపడ్డ మొండి గోడలుగా మిగిల్చారన్నారు. గత పాలకులు పట్టాలంటూ పేపర్లు చేతిలో పెట్టి రుద్రవరం పందిపాడు లాంటి ప్రాంతాలకు తరలి వెళ్లాలని చెబుతున్నారన్నారు. గ్రామాల్లో బతకలేక పట్టణ ప్రాంతాలకు వలస వచ్చి అద్దెలు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న పేదలకు పనులకు అనుకూలమైన స్థలాలను కేటాయించి ఇవ్వకుండా ఆ స్థలాలను రియల్ ఎస్టేట్ గద్దలు తన్నుకు పోతున్నా చోద్యం చూస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములను రాజకీయ నాయకుల తాబేదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెవిన్యూ అధికారులు పోలీసు అధికారులు సైతం కబ్జాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకొని పేదలు స్వాధీనం చేసుకున్న భూమిలోనే ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని లేకపోతే 15 రోజుల్లో సిపిఎం పార్టీ గానే పేదలకు గుడిసెలు వేసి నివాసయోగ్యం కల్పిస్తామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వై నగేష్, ఎన్ అలివేలు, కే అరుణ, విజయ రామాంజనేయులు, సాయిబాబా, నరసింహులు, రామకృష్ణ, అబ్దుల్ దేశాయ్, షరీఫ్, సుభాన్, సుధాకరప్ప, సాయి, ఎన్ జి కృష్ణ, రఫీ వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

# మండలి ఎన్నికల్లో బి.సి.లకు పెద్దపీట వేసిన చంద్రబాబు

## తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి



**కర్నూలు పల్లె వెలుగు.....**యం.యల్.ఎ.ల కోటాలో ఏర్పడిన రాష్ట్ర శాసనమండలి స్థానములకు తెలుగుదేశంపార్టీ అభ్యర్థులుగా పోటచేసేందుకు బి.సి. యస్.సి. సామాజిక వర్గముల వారికి అవకాశం కల్పిస్తూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర విధ్యాశాఖామాత్యులు నారా లోకేష్ అవకాశం కల్పించినందులకు, అలాగే కర్నూలు జిల్లా నుండి బి.టి.(బెందుల తిరుమల నాయుడు కి అవకాశం కల్పించినందులకు తెలుగుదేశంపార్టీకి చెందిన పార్లమెంట్ ఉపాధ్యక్షులు బెత క్రిష్టుడు, కుంపటి క్రిష్ణ మరియు వాల్మీకి సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ, వారిరువురికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఆవరణలో ఉన్న కీ. శే., నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలిగటించి నివాలులర్పించారు. తర్వాత బాణసంచా కాల్చి, తదుపరి జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ను కట్చేసి ఒకరికొకరు పంచుకున్నారు. కార్యక్రమానికి హజరైన సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బి.సి.ల పక్షపాతి అని చంద్రబాబు రుజువు చేశారనీ, బి.టి.నాయుడు తెలుగుదేశంపార్టీకి అంకితభావంతో పనిచేసిన విధ్యావంతులనీ, అటువంటి వారిని గుర్తించి రెండు పర్యాయములు పార్లమెంట్ కు పోటీచేసే అవకాశం కల్పించిదనీ, ప్రస్తుతం యం.యల్.సి.గా పనిచేయుచున్న వారి పదవి కాలం ముగియనున్నందున వారిని తిరిగి యం.యల్.సి. అభ్యర్థిగా పోటీకి దింపిన పార్టీ అధినేత బి.సి.ల పట్ల ముఖ్యంగా వాల్మీకుల పట్ల తనకున్న చిత్తశుద్దిని చాటుకున్నారనీ అన్నారు. బి.సి. నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు కి సర్వదా వాల్మీకి సమాజం రుణపడిఉ ంటుందనీ, శ్రీ బి.టి.నాయుడు యం.యల్.సి.గానే కాక మరెన్నో ఉన్నత పదవులను అదిష్టించి జాతీ పేరును నిలుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కి చెందిన నాయకులు జె. తిరుపాల్బాబు, నాగరాజుయాదవ్, జిదరూర్ జేమ్స్, హనుమంతరావుచౌదరి, యస్, షేక్షావలి, జి. శ్రీదర్, యం. దేవరాజ్, యస్.కె. అహ్మదాబాష, ప్రవీణ్, మద్దిలేటి.

## అధునాతన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను , హెల్మెట్ అవగాహన పై ఆటో అనౌన్స్ మెంట్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.



### ట్రాఫిక్ క్రమబద్దీకరణకు , రహదారి భద్రత నిబంధనల పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన పెంచేందేకు ఈ కార్యక్రమం.

**కర్నూలు పల్లె వెలుగు......** ట్రాఫిక్ క్రమబద్దీకరణ కు, రహదారి భద్రత నిబంధనల పై ప్రణాళిక బద్దంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన పై ఆటో అనౌన్స్ మెంట్ ర్యాలీ, అధునాతన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు జెండా ఊపి ప్రారంభించారు. విలేకరులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ... కర్నూలు పట్టణంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో 15 ఆటోలతో ట్రాఫిక్ హెల్మెట్ పై అవగాహన బ్యానర్లతో , ఒక రోజు ఆటో అనౌన్స్ మెంట్ ర్యాలీ నిర్వహించేందుకు ఆటో యూనియన్ వారు స్వచ్చంధంగా ముందుకు వచ్చారన్నారు.

రద్దీ ప్రాంతాలలో హెల్మెట్ పై అవగాహన చేస్తూ , సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ తో ఆటో లు తిరుగుతూ కర్నూలు పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తాయన్నారు. కర్నూలు ఆటో యూనియన్ వారికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సామాజిక భాధ్యత కలిగిన దాతల సహాకారంతో రద్దీ ప్రాంతాలైన బళ్ళారి చౌరస్తా, బస్టాండ్లు వంటి పలు ప్రదేశాలలో 4 అధునాతన డిజిటల్ బ్యానర్స్ ను ఏర్పాటు చేశారన్నారు. ఈ డిజిటల్ బ్యానర్స్ హెల్మెట్ ధారణ గురించి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియజేస్తాయన్నారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులకు రేడియం జాకెట్స్ ను , 125 మూవబుల్ బారికేడ్స్ ను ఇవ్వడం జరిగిందన్నారు.



కర్నూలు బి. క్యాంపు కు చెందిన మహిళా ఆటో డ్రైవర్ గౌతమి మాట్లాడుతూ...ఇంట్లో పరిస్థితులు సరిగా లేకపోవడంతో ఉద్యోగం చేయడం ఇష్టం లేక ఆటో యూనియన్ వారి సహకారంతో ఆటో డ్రైవింగ్ ఫీల్డ్ ఎంచుకున్నానన్నారు. మహిళలు ఇంట్లోనే ఉండిపోకుండా ధైర్యంగా ఏదో ఒక వృత్తిలో రాణించాలన్నారు. మైనర్ పిల్లలు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులను బాధలకు గురి చేస్తున్నారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించకుండా, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వావాహనాలు నడపాలన్నారు. అనంతరం ( 1. సిఎంఆర్ – ప్రేమ్ రెడ్డి, సత్యనారాయణ, 2. చందన బ్రదర్స్ – నాగ మునేశ్వరరావు, శశిధర్ రెడ్డి, 3. నాగార్జున సిమెంట్ – సాంబశివారెడ్డి, సినియర్ మేనేజర్ , 4. శ్రీశైలం ఆర్ ఎం సి – కోటిరెడ్డి) దాతలకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, సిఐలు మన్సురుద్దీన్, తేజమూర్తి, కేశవరెడ్డి, అబ్దుల్ గౌస్, రామయ్యనాయుడు, నాగరాజా రావు, గుణశేఖర్ బాబు మరియు ట్రాఫిక్ పోలీసులు, ఆటో యూనియన్ వారు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘాల సభ్యులు భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు నంది పత్రిక......**ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘాల సభ్యులు భాగస్వాములై ప్రకృతి వ్యవసాయ విస్తరణకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పిలుపునిచ్చారు..సోమవారం సునయన ఆడిటోరియం లో "ప్రజా భాగస్వామ్య పకృతి వ్యవసాయం – నవ సార్వత్రిక సూత్రాలు" , "ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మహిళా సంఘాలు ఆచరించవలసిన సప్త సూత్రాలు" అన్న వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మహిళా సంఘాలు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు..సంఘ సమావేశాల్లో ప్రకృతి వ్యవసాయంపై చర్చించుకోవాలని, సంఘం లోని రైతులు అందరి ప్రకృతి వ్యవసాయం చేయాలని కలెక్టర్ సూచించారు..ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు..అలాగే ప్రకృతి వ్యవసాయంలో నిర్దేశించిన నవ సూత్రాలను పాటించాలని సూచించారు.. మెరుగైన వ్యవసాయ పద్ధతులు, కషాయాల ద్వారా చీడపీడలను నివారించుకోవాలని, ఎటువంటి రసాయన ఎరువులు, పురుగుమందులు, సిలింధ్ర నాశకాలు మరియు కలుపు మందులు వాడకుండా, ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను పండించాలని, అధిక దిగుబడులను సాధించి, మంచి ఆదాయం పొందాలని కలెక్టర్ రైతులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ చంద్రశేఖర్, పి ఎల్ ఎం పి లక్ష్మయ్య, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్, న్యాచురల్ ఫామింగ్ అసోసియేట్ మల్లికార్జున, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## శంభాజీ మహారాజ్ కు చిత్ర నివాళి

### -ఒకే చిత్రంలో శంభాజీ చరిత్రలో ప్రధాన ఘట్టాలు





**నంద్యాల . మార్చి 10. పల్లె వెలుగు...):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్ర కారుడు రాష్ట్ర ప్రభుత్వ కళారత్న అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్ ధర్మవీరుడు శంభాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్ర లో కొన్ని ముఖ్యమైన ఘట్టాలు ఒకే చిత్రంలో వేశారు. %ూ%3 డ్రాయింగ్ చార్ట్ పై వాటర్ కలర్ పెయింటింగ్స్ తో 9 గంటల సమయంలో వేసి చిత్ర నివాళులు అర్పిచారు. ఈ చిత్రం లో శంభాజీ బాల్యం నుండి మరణం వరకు చూపించారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్య పాలకుడు ఔరాంగజేబు మనిషి రూపంలో వున్నా రాక్షసుడు. అతి క్రూరుడు, దుర్మార్గుడు. తన తండ్రి షాజహాన్ ను చెరసాల లో పెట్టి హింసించి ఆయన చావుకు కారణ మయ్యాడు. సోదరులను, తోబుట్టువులను హత్య చేసాడు. హిందువులను ఇస్లాం మతంలోకి మారాలని ఒత్తిడి చేసాడు. నీచమైన పాలన చేసాడు. మహావీరుడు ఛత్రపతి శివాజీ మరణం తర్వాత మరాఠా సామ్రాజ్యన్ని ఈజీగా జయించవచ్చు అనుకున్నాడు. కాని ఆ సింహం కడుపున సింహంమే పుట్టింది. ఆ సింహంమే శంభాజీ మహారాజ్.శివాజీ తర్వాత శంభాజీ మహరాజ్ 9 సవత్సరాలు పరిపాలన చేసారు.9 ఏళ్లలో 120 యుద్దాలు చేసి తన పరాక్రమం చూపించాడు.. ఔరాంగజేబుకు కంటికి కునుకు లేకుండా చేసాడు. చివరికి పిరికిపందగా కుట్ర పన్ని బందించి హింసిచాడు. ఇస్లాం మతంలో మతం మారితే వదిలేస్తా అన్నాడు. నీవు ఎన్ని హింసలు పెట్టిన మారేది లేదు అన్నాడు. సింహన్ని బందించి హింసలు పెట్టిన సింహం సింహమే. దాని సౌర్యం తగ్గదు. దాని గర్జన తగ్గదు.40 రోజులపాటు చిత్ర హింసలు పెట్టి దేహంలోని రోజుకో భాగం కోసి హింసిచాడు. కళ్ళలో మండే ఇనుప చువ్వలు గుచ్చారు, నాలుక కోసినారు, గోళ్లు పట్టకారుతో పీకినారు, చర్మం వలచారు అతి ఘోరంగా చిత్ర హింసలు పెట్టిన జై జగదాంబ, హర హర మహాదేవ అంటూ అసువులు బాపారు. ప్రతి భారతీయుడు శంభాజీ మహారాజ్ వంటి వీరుని గురించి తెలుసు కోవాలి. ఆయన తండ్రి ఛత్రపతి శివాజీ మాదిరిగానే మంచి పరిపాలన చేసారు. ఔరంగజేబు ను వ్యతిరేకించాడు గాని అన్ని మతాలను గౌరవించారు. ముస్లింలను, సోదర సోదరి మణుల గా ఆదరించారు.మంచి క్రమశిక్షణ, బాధ్యత కలిగిన పరిపాలన, స్త్రీ లను గౌరవించడం, దేశ భక్తి, దేవుని మీద భక్తి, సౌర్యం లో ఇలా అన్ని లక్షణాలు వుండే ధర్మ వీరుడు శంభాజీ మహారాజ్. తన తండ్రి%ు% స్థాపించిన హిందూ స్వరాజ్యన్ని రక్షించారు. ఆ మహా వీరుని స్మరించుకుంటూ ఆయన చిత్రాన్ని వేసి చిత్ర నివాళులు అర్పించాను. జై శంభాజీ.... జై జై ధర్మవీర్ మార్చి 11 న శంభాజీ మహారాజ్ వర్ధంతి. చింతలపల్లె కోటేష్

## ఖాళీ కుర్చీలతో పీజేఆర్ఎస్



**కొత్తపల్లి: పల్లె వెలుగు.** కూటమి ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహించి ప్రజలనుంచి సమస్యలపై ధరఖాస్తులను అధికారుల ద్వారా స్వీకరించి పరిష్కరిస్తామని పేరుకు మాత్రమే చెప్పిందనడానికి ఈ సంఘటనే నిదర్శనం. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో పీజేఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. అయితే సోమవారం ఈ కార్యక్రమం ఖాళీ కూర్చీలతో నిర్వహించాల్సిన దుస్థితి వచ్చింది. సమస్యలు చెపుకొనేందుకు వచ్చిన ప్రజలకు అధికారులు లేక ఖాళీ కుర్చీలు దర్శమివ్వడంతో చేసేది ఏమిలేక వెనుతిరిగి వెలుతూ ఇలాంటి అధికారులులేని సమావేశాలు ఎందుకు నిర్వహించాలని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరి వీరితో పాటు మరో రెండు శాఖల అధికారులు మాత్రమే హాజరు కావడం గమనార్హం. ఇలా ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకాని అధికారులపై జిల్లా ఉన్నతస్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## క్లాక్ టవర్ వద్ద క్రికెట్ అభిమానుల సందడే సందడి

**అనంతపురం అర్బన్ మార్చి 9 పల్లె వెలుగు.** అనంతపురంలోని క్లాక్ టవర్ వద్ద క్రికెట్ రాత్రి సుమారు గా 9.30.నుండి 10 ఆ మధ్య సమయం లో అభిమానులు సందడి చేశారు. ఆదివారం టీమ్ ఇండియా ఛాంపియ టోపీ గెలవడంతో యువత బైకు ల మీద జాతీయ జెండా ను ఊపుతూ కేరింతాలు కొడుకు తమ ఆనందన్ని వేక్తం చేశారు.వరుస గా రోహిత్ శర్మ కెప్టెన్సీ లో 2 సార్ల కప్ లు సాధించడం అనంత యు వత మరియు అభిమాములు టపాసులు కాలుస్తూ, స్వీట్స్ పంచుతూ హల్చల్ చేశారు.




## పోలీసు స్టేషన్లో చేరిన పది ప్రశ్నపత్రాలు



**కొత్తపల్లి:పల్లె వెలుగు.**ఈనెల 17 వ తేదిన నిర్వహించే పదవ తరగతి ప్రశ్నపత్రాలు కొత్తపల్లి చేరినట్లు పరీక్షల నిర్వహణాధికారులు వెంకటరమణ ఆచారి, వెంకట శివుడులు అన్నారు. సోమవారం కొత్తపల్లికి వచ్చిన ప్రశ్నపత్రాలను స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో స్టేషన్లో భద్రపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కొత్తపల్లి, గోకవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల నందు పది పరీక్షా కేంద్రాలను విద్యాశాఖవారు ఏర్పాటు చేశారన్నారు. వీటిలో ఈనెల 17 వతేదినుంచి పరీక్షలు మొదలౌతాయన్నారు. ఈ పరీక్షల్లో 153 బాలికలు, 138 మంది బాలురు వ్రాత పరీక్షలు రాస్తారన్నారు. ఈ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఉదయం 8:30 గంటల సమయానికే పరీక్షా కేంద్రాలను చేరుకోవాలని సూచించారు. వీటికి సంబంధించిన ప్రశ్న పత్రాలు స్థానిక పోలీసు స్టేషన్లో భద్రపరిచామని సూచించారు. వీరి వెంట పరీక్షల డిపార్ట్మెంటల్ అధికారులు ఇబ్రహీమ్, రఘుస్వామి,కానిస్టేబుల్ అశ్వక్లలు ఉన్నారు.

## రిజర్వేషన్ జాబితాలో ఓబీసీగా గుర్తించాలి

**చిత్తూరు జిల్లా బ్యూరో కుప్పం పల్లె వెలుగు.** మార్చి 10 : కుప్పం నియోజకవర్గ కోఆర్డినేటర్ చెక్కు నత్తం మణి, సాధికార సమితి అధ్యక్షులు మునిరత్నంలు శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను సోమవారం కలిశారు. ప్రభుత్వ రిజర్వేషన్ జాబితాలో ఓబీసీగా గుర్తించాలని వారు కంచర్ల శ్రీకాంత్ ను కోరారు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ చెక్కునత్తం మణి, నియోజకవర్గ యువత అధ్యక్షులు బాలాజీ, ప్రభు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### -జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు.** నంద్యాల జిల్లా గడివేముల గ్రామంలో భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలని గోడపత్రికలను విడుదల చేశారు అనంతరం జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ చంద్రుడు బాషా తదితరులు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా కదిరిలో ఏప్రిల్ 22,23,24,న జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలని వారు కోరారు రాష్ట్రంలో అధికారంలో వున్నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడం లో విఫలమైందని రాష్ట్రం లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం నీటిమీద బుడగలా తయారైందని వారు ఆరోపించారు.అందరికి సూపర్ సిక్స్ పధకాలు అమలులోకి తీసుకరావడం లో కూటమి ప్రభుత్వం విఫలమైనదన్నారు ఫించన్లు పెంచుతామని చెప్పిఉన్నావాటికి మంగళం పాడే విధంగా సాకులు వెతుకుతున్నారని వారు ఆరోపించారు .రాష్ట్రంలో నిత్యావసర ధరలు ఆకాషాన్ని అంటుతున్నాయని వాటిని అదుపులో తీసుకరావడం లో పూర్తిగా విఫలమైయ్యారాని అన్నారు .కర్నూల్ జిల్లా నంద్యాల జిల్లాలో వలసలను నివారించడంలోను వేసవి కాలం ఆరంభం అయి గ్రామాల్లో నీళ్లు దొరకడం లేదు కానీ బెల్ట్ షాపుల్లో మద్యం మాత్రం పూళ్లుగా దొరుకుతుందని వారు ఏద్దేవా చేశారు ఇకానైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు.



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ పై అవగాహన సదస్సు



**నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు..:**శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలోని కెరీర్ డెవలప్మెంట్ సెల్ మరియు నాస్కామ్ సంస్థ కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ మరియు డీప్ లర్నింగ్ టెక్నాలజీస్ పై (డిజిటల్ 101 జర్నీ) అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు లేటెస్ట్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పైన అవగాహన పొందటమే కాకుండా ఆ సంబంధిత అంశాలలో ప్రాజెక్టులు కూడా చేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా నాస్కామ్ నుంచి కె ఇంతియాజ్ భాషా పాల్గొన్నారు.ఇంతియాజ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమకు నచ్చిన అంశంలో నాస్కం వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా ఆ సంబంధిత అంశంలో ఎగ్జామ్ రాయడం ద్వారా పాస్ అయిన వారు సర్టిఫికెట్ పొందొచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమానికి డెవలప్మెంట్ సభ్యులు మరియు కళాశాలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

# నూర్ భాషా దూదేకులకు చట్టసభలలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించండి

మర్రిపాడు మార్చి 10 పల్లె వెలుగు మర్రిపాడు మండల నూర్ భాషా కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు ఎస్.కె మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.రాష్ట్రం లో ఉన్న 20 లక్షల మంది నూరుభాష కులస్థులకు చిరకాల వాంఛ అయిన చట్ట సభలలో నూరుభాషా కులం తరపున ప్రాతినిధ్యం వహించడానికి అవకాశం ఇవ్వాలని పలుమార్లు అన్ని రాజకీయ పార్టీ లకు విన్న వించడం జరిగినది . 2013 లో గుంటూరు లో జరిగిన దూదేకుల గర్జన సభకు ముఖ్యమంత్రి విచ్చేసి నూరుభాషలకు 5 ఎమ్మెల్యే , 2 ఎంపీ సీట్ లు తెలుగుదేశం పార్టీ తరపున కేటాయిస్తామనీ లక్ష మంది నూరుభాష ల సాక్షిగా ప్రకటించారు. కానీ మాకు ఎలాంటి సీట్ లను కేటాయించలేదు . యువగళం పాదయాత్ర సందర్భముగా దూదేకుల కులస్తులతో జరిగిన ఆత్మీయ సమావేశం లో గౌరవ యువనాయకులు, మంత్రి వర్యులు నారా లోకేష్ మాట్లాడుతూ 1999 లో విజయవాడ పచ్చిమ నియోజకవర్గం నుండి కె నాగుల్ మీరా కి తెలుగుదేశం పార్టీ అవకాశం ఇచ్చిందని , మేము అధికారం లోకి రాగానే నోరుభాషలను చట్ట సభలలో అవకాశం ఇస్తామని మాట ఇచ్చివున్నారు .అలాగే నామినేటెడ్ పదవులలో ముస్లిం లతో పాటు నూరుభాషలకు జనాభా ప్రాతిపదికన నామినేటెడ్ పదవులు కేటాయించాలని కోరుచున్నాము. ప్రతి మైనారిటీ నామినేటెడ్ పదవులలో 2:1 నిష్పత్తి లో చైర్మన్ , డైరెక్టర్ ,మెంబర్స్ గా నియమించాలి .తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లో నూరుభాషలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని , కార్పొరేషన్ కు 100 కోట్లు లను కేటాయిస్తామని ప్రకటించారు. చాలా కార్పొరేషన్ లు ప్రకటించారు కానీ నూరుభాష కార్పొరేషన్ ఏర్పాటు వేయలేదు.ఇప్పటికీ అయినా నూరుభాష కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని కోరుచున్నాము.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భముగా నూరుభాష లు అధికం గా ఉన్న ప్రాంతాలలో పార్టీల తరపున నూరుభాష అభ్యర్థులను నియమించాలని కోరుచున్నాము .. ప్రతి జిల్లా నుండి తెలుగుదేశం పార్టీ తరపున పార్టీ పుట్టినప్పటి నుండి పార్టీ కోసం పనిచేసిన నూరుభాష లకు అత్యధికం గా నామినేటెడ్ పదవులు , పార్టీ పదవులు కేటాయించాలని కోరుచున్నాము.నూరుభాష ల



పిల్లలు స్కూల్స్ లో ఎదుర్కొంటున్న ఆన్లైన్ లో నమోదు సందర్భముగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని పరిష్కారం కొరకు ఒకే పర్మినెంట్ గో ను ఇండియన్ -ఇస్లాం - దూదేకుల గా ఇవ్వాలని కోరారు..ఈ కార్యక్రమము లో మర్రిపాడు మండల మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, మండల కార్యదర్శి ఆర్ సిద్దయ్య, మండల వైస్ ప్రెసిడెంట్. షేక్ కాలేశా, సమన్వయ కమిటీ అధ్యక్షులు హుస్సేన్ పీరా,ఎస్.కె మబూ సాహెబ్, ఎస్.కె ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

# రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ నుండి రైతులను కాపాడండి




నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు :నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామం రైతులను రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి కాపాడాలని వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో కలెక్టర్ ని కోరిన సిపి ఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి జి సోమన్న సహాయ కార్యదర్శి కే భాస్కర్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు నుంచి యాజమాన్యం వారు గ్రామాల రైతులను నష్టపరిహారం చెల్లించకుండా రైతులు వేసుకునే పంటలకు నష్టం కలగజేస్తూ రైతులు వెళ్లి యాజమాన్యం వారిని అడిగితే వారి పైన కేసులు పెట్టిస్తున్నారు .ప్రతి ఒక్కరూ రైతుల మీద పడి రాబందుల పీక్కు తినడమే పరిపాటి అవుతోంది రైతుల సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు ప్రభుత్వము ప్రభుత్వ పెద్దలు ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ కంపెనీల యాజమాన్యాలకి వత్తాసు పలుకుతుంటే రైతు గోడు ఎవరికి చెప్పుకోవాలి.దశాబ్దాలుగా గ్రామంలో ఉన్న దేవాలయ మాన్యం భూములు గ్రామ సభలో బహిరంగ వేలం ద్వారా రైతులకు కౌలుకు ఇస్తూ ఉంటారు .దీనివల్ల సన్న చిన్న కారు కౌలు రైతులు కౌలుచేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు.అలాంటిది మన్యం భూముల్లో రైతులు పంటలు వేసుకుని సాగులో ఉండగానే ఎండోమెంట్ వారు రాంకో సిమెంట్ యాజమాన్యానికి మన్యం భూములను రాసిచ్చే విధంగా జీవో ఇవ్వడం ఎంతవరకు సమంజసం దీన్నిబట్టే అర్థమవుతుంది ప్రభుత్వ అధికారులు కంపెనీలు యాజమాన్యాలకి మద్దతులిస్తున్నాయి వెంటనే దేవాదాయ శాఖ వారు రాంకో సిమెంట్ కంపెనీకి ఇచ్చినటువంటి జీవోలు రద్దుచేసి బహిరంగ వేలం ద్వారా మన్యంపుములను రైతులకు కేటాయించాలని, ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలని రైతులకు పంట పొలాలకు వెళ్లడానికి అనుకూలంగా రైల్వే ట్రాక్ కు ఒక అండర్ పాస్ బ్రిడ్జి కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమములో సంజామల రైతు సంఘం నాయకులు అబ్రహం కల్వటాల గ్రామ రైతులు ప్రతాపరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పెద్దయ్య వినయ్ పుల్లయ్య శ్రీను నాగేశ్వరరావు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12వ తేదీ యువత పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## -ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష

నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు ):వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 12వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న యువత పోరుబాట కార్యక్రమాన్ని యువత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు నంద్యాల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ భాష అధ్యక్షతన యువత పోరుబాట కార్యక్రమం సంబంధించిన పోస్టర్ ను వారు ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి వారి ఓట్లను దండుకొని అధికారాన్ని చేపట్టారని యువతను దగా చేశారని, మోసపూరితపు వాగ్దానాలను చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని మాట ఇచ్చి మోసం చేశారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం సాధ్యం కాదని చెప్పడం ఎంతో దారుణం అన్నారు. చంద్ర బాబు తనదైన నైజాన్ని ప్రదర్శించారని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని, హామీలను తూచా తప్పకుండా అమలు చేశారని, మాట ఇచ్చి నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విద్యార్థులను దగా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విధి విధానాలను ఎండ కట్టేందుకు యువత కదలి రావాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థుల తరపున న్యాయం జరిగే వరకూ వైఎస్ఆర్ పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ తదితర వాటిని చెల్లించే వరకు తమ పోరాటాలు ఆగవన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న కాలంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేశారని, అయితే వాటిని నిర్వీర్యం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేట్ పార్ట్నర్షిప్ మోడ్లో వారికి దారా దత్తం చేశారన్నారు. అంతేకాకుండా పులివెందులలో మంజూరైన మెడికల్ సీట్లను అవసరం లేదని ప్రభుత్వానికి ఉత్తరం రాయడం దారుణమైన చర్యలకు అద్దం పడుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపద్ద వాగ్దానాలను ఎండగట్టేందుకు ఈనెల 12వ తేదీ అన్ని జిల్లా కేంద్రాలలో చేపడుతున్న యువత పోరుబాట కార్యక్రమంలో యువత విద్యార్థులకు ప్రజలు మద్దతు పలకాలని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాభూన్నిసా, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మాజీ ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకుడు దేశం సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి దేవనగర్ భాష, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్, వైఎస్ఆర్సిపి మేధావుల సంఘంజిల్లా అధ్యక్షుడు రస్సులు అజాద్, వైఎస్ఆర్సిపి జిల్లా మున్సిపల్ ప్రెసిడెంట్ టివై శివయ్య , వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎం తిరుపతి, వైఎస్ఆర్సిపి జిల్లా కౌన్సిలర్ ప్రెసిడెంట్ రమణ, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ ఆరిఫ్ నాయక్ ,మేసా చంద్రశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, భాషిద్, కో ఆప్షన్ సభ్యుడు సలాం ముల్ల, వైసిపి నాయకులు రహంతుల్లా, గన్ని కరీం, సాయిరాం రెడ్డి గోపాల్ రెడ్డి, కాల్వ నాగరాజు, అంజి, కుమ్మరి రాముడు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీలుగా ఎన్నికైన కావలి గ్రీష్మ , బీధ రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు లకు అభినందనలు తెలిపిన ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల ప్రతినిధి. మార్చి 10.పల్లె వెలుగు :నంద్యాల శాసనమండలిలో పార్టీ మరియు ప్రజల వాణిని వినిపించడంతోపాటు.. ప్రతిపక్ష కుటిల విమర్శలను తిప్పికొట్టడంలో సమర్థవంతంగా పనిచేయాలని నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీలను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కోరారు.ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీలుగా ఎస్సీ, బీసీ, మహిళ, విద్యావంతుల సమ్మేళనంగా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు .. వెన్నెముక లాంటి బిసి,ఎస్సీ ఎస్టీ, మైనారిటీ లకు సముచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని మరోసారి రుజువైందని చంద్రబాబు గారు సాహసోపేతమైన నిర్ణయాలతో అభివృద్ధి కార్యక్రమాల్లో అందరిని భాగస్వామ్యం చేస్తున్నారని అన్ని వర్గాలను ప్రోత్సహిస్తూ విద్యావంతులు, యువతకు పార్టీ సముచిత అవకాశాలు కల్పించిందన్నారు . పార్టీ ఆవిర్భావం నుంచి యువత, విద్యావంతులు, వివిధ వృత్తులలో ఉన్నవారికి, మహిళలు, గ్రాడ్యుయేట్లకు పెద్దపీట వేసిన ఎన్టీఆర్ విధానాన్ని చంద్రబాబు కొనసాగిస్తున్నారని అన్నారు ... కాంగ్రెస్ దాష్టికాలను ఎదిరించిన ప్రతిభా భారతి కుమార్తె, జస్టిస్ పుల్లయ్య మనుమరాలు గ్రీష్మ పెద్దల సభలో సమర్థవంతంగా తన వాని వినిపించాలని కోరుకుంటూ గ్రీష్మ కు నా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు .అలాగే పార్టీ పదవి ద్వారానే నెల్లూరు జిల్లాలో అందరిని సమన్వయం చేసి రైతాంగ సమస్యలపై సమర్థవంతంగా పనిచేసిన బీదా రవిచంద్ర యాదవ్ పార్టీ ఇచ్చిన అవకాశంతో మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చంద్రబాబు గారు జైలులో ఉన్నప్పుడు న్యాయవాదులతో మాట్లాడడమే కాకుండా పార్టీ అధినేతకు పార్టీ కార్యకర్తలకు అనుసంధానకర్తగా వ్యవహరించి నేడు ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకున్న బీటీ నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు.




# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం అర్బన్ మార్చ్ 10 పల్లె వెలుగు అనంతపురం అర్బన్ జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. కమల నగర్ లోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో జరుపుతున్న పరీక్ష లను పరిశీలించారు. అన్ని కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలియజేశారు. అధికారులు అన్ని రకాల భద్రత చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.



# నంద్యాలలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగస్తుల ఆందోళన

నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు :నంద్యాల బస్టాండ్ లో ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు.2014 కంటే ముందు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగస్తులకు సామాజిక పింఛన్ ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు.రిటైర్డ్ ఉద్యోగస్తుల ఆధార్ కార్డులను ఆన్లైన్లో కొట్టగానే ఎంప్లాయిస్ అని చూపిస్తుందని మరి ఏ పింఛన్ రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈపీఎఫ్ పెన్షన్ 1400 నుంచి 2వేలు మాత్రమే రావడంతో తమ జీవనోపాధి గడవట్లేదని ఆందోళన చెందుతున్నారు.గత వైసిపి ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వమైనా సామాజిక పింఛన్ కల్పించి తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.



# ఉపాధి కూలీల సమస్యలపై మార్చి 12 చలో విజయవాడ జయప్రదం చేయండి.

## -ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం



నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ నందు ఉన్న నరసింహయ్య భవన్ నందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల మార్చి 12 ఉపాధి కూలీల సమస్యలపై చలో విజయవాడ జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా కమిటీ నాయకత్వం పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ ఉపాధి బిల్లులు పడక కూలీలు నానా అవస్థలు పడుతున్నారని, రవాణా చార్జీలు లేక పనిచేసే చోట సౌకర్యాలు లేక ప్రమాదం జరిగిన ప్రభుత్వం భరోసా లేదని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా పేదలపై ఇంత నిర్లక్ష్యం వహించడం చాలా దారుణం అన్నారు. అదేవిధంగా భూమిలేని పేదలకు రెండు ఎకరాలు సాగుభూమి ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇచ్చి గృహ నిర్మాణం చేపట్టాలని, ఇప్పటికే నిర్మించిన టీడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలని, ఉపాధికి బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్రమైన అన్యాయం చేశారని తక్కువ బడ్జెట్ ఉండడంతో కూలీలకు పని దినాలు తగ్గాయని వారు అన్నారు. ఈ పేదల సమస్యలపై మార్చి 12న జిల్లా వ్యాప్తంగా పేదలందరూ చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్ ,జిల్లా నాయకులు ఎం సుధాకర్ ,డేవిడ్, స్వాములు, ఓబులేసు, ఫకీర్ సాహెబ్, భాష ,మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

# కన్ను కోల్పోయిన బాధితుడుని పరామర్శించిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు :నంద్యాల క్రికెట్ సంబరాల్లో అకాతాయిలు శృతి మించి బాణాసంచా కాల్చడంతో నంద్యాల వాసి ఎడమ కన్ను కోల్పోవడంతో బాధితుడిని సంజీవనగర్ గేట్ దగ్గర గల శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి చేరుకొని బాధితుడిని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పరామర్శించారు.ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు విజయం సాధించడంతో ఆదివారం సాయంత్రం నంద్యాలలో యువకులు సంబరాలు జరుపుకున్నారు. అయితే, కొందరు అకతాయిలు మద్యం సేవించి విచ్చలవిడిగా బాణాసంచా కాల్చడం తీవ్ర పరిణామాలకు దారి తీసిందన్నారు.నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్కు చెందిన చిరు పండ్ల వ్యాపారి మాబాషా, తన పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో శ్రీనివాస్ సెంటర్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిలిచిన సమయంలో, కొంతమంది అకతాయిలు కాల్చిన బాణాసంచా నేరుగా అతని కంటిపై పడింది. ఈ ఘటనలో ఆయన ఎడమ కన్నుకు తీవ్ర గాయం కాగా, స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు అన్నారు . ఈ ఘటన తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాలాజీ నర్సింగ్ హోమ్లో వైద్యులు అత్యవసర చికిత్స అందించి, గాయం తీవ్రతను పరిశీలించిన తర్వాత, బాధితుడి ఎడమ కన్నును పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఈ సంఘటన ఎంతో బాధాకరమని ఒకరి నిర్లక్ష్యం వల్ల మరొకరి కన్ను కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్బంగా ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.

# రుక్మిణి సమేత పాండురంగ స్వామి 32 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు :నంద్యాల స్థానిక పాండురంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి 32వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని అక్కడ నిర్వహించిన గరుడ సేవా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆ రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని నంద్యాల అభివృద్ధి చెందాలని కోరారు అనంతరం ఫిరోజ్ ని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.అనంతరం భోజన కార్యక్రమంలో ఫిరోజ్ పాల్గొని భక్తాదులకు భోజనాలు వడ్డించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాండురంగాపురం పంచాయతీ ఇన్చార్జి గుదిబండ ఆదిరెడ్డి, కాచిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి,మారుతి ప్రసాద్, గుది బండ సతీష్ రెడ్డి, జయేశ్వర్ రెడ్డి, బసి రెడ్డి, టి.బసి రెడ్డి, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎండి ఫిరోజ్ ని ఘనంగా సన్మానించిన వైయస్సార్ నగర్ కు నాయకులు



నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు ):నంద్యాల ... తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నందమూరి నగర్, వైఎస్సార్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న 20 వేల మంది ప్రజల కొరకు హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సమాజానికి కేటాయించిన స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఎన్ఎండి ఫిరోజ్ ని ఘనంగా వార్డు ఇంచార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సమాజ ప్రతినిధులు, మత పెద్దలు, స్థానిక నాయకులు కలిసి ఎన్ఎండి ఫిరోజ్ సేవలను ప్రశంసిస్తూ శాలువా కప్పి, అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. నందమూరి నగర్, వైఎస్సార్ నగర్ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి చెందేలా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నాయకత్వంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం. ప్రజల కోసం నిరంతరం పనిచేయడం నా బాధ్యతనని ఈ సందర్భంగా తెలియజేశారు . గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదని, తాను అధికారులతో చర్చించి స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించడంతో పాటు, తగిన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపి రాబోయే రోజుల్లో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకొచ్చి హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాజనికి చెందిన మూడు స్మశాన వాటికలను ఘనంగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వారికి హామీనిచ్చారు. నంద్యాలలో సమాజ సమగ్రతకు, మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు. ఇలా 3 ప్రధాన మతాలకు చెందిన నాయకులు ఇలా కలిసి ఉండటం సమాజ సమగ్రతకు, మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ప్రతినిధులు, మస్జిద్ ఇమాములు, చర్చి పాస్టర్లు, వైయస్సార్ నగర్ తెలుగుదేశం పార్టీ నాయకులు , టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయండి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల ప్రతినిధి. మార్చి 10.పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సారా నిర్మూలనకు ప్రభుత్వం “నవోదయం 2.0” పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిందని.... ఈ మేరకు నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు ముందు సారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నాటు సారాను అరికట్టేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయం చేసుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 19 గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలను గుర్తించారని ఈ ప్రాంతాల నుండి అక్రమ రవాణా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మరో 129 గ్రామాల్లో నాటు సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని వీటన్నింటినీ నిర్మూలించే బాధ్యత రెవెన్యూ, పోలీస్, అటవీ, ఎక్సైజ్ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సారా తయారు చేసే వ్యక్తులు కచ్చితంగా పునరావాసం కల్పించాలని కోరుతారని ఇందుకు సంబంధించి డిఆర్డిఎ, డ్వామా అధికారులు పునరావాస కల్పనకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సారా తయారు చేసే వ్యక్తుల జీవన ప్రమాణాలకు, స్వయం ఉపాధికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారీ చేసే వ్యక్తులు, తరలించే వారు, విక్రయించే వారిని గుర్తించి వివరాలు సేకరించేందుకు గ్రామ, మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ అటవీ ఎక్సైజ్ అధికారులతో పాటు సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీల ద్వారా సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, బెల్లం సరఫరా చేసే వ్యాపారులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు గుర్తించిన వారిపై బైండోవర్ నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా నవోదయం 2.0 పోస్టర్ ను కలెక్టర్, జెసిలు ఆవిష్కరించారు

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించండి



## -పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి



నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు :ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి నిర్ణీత కాల పరిమితిలోపు పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న పిజిఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన ఫిర్యాదులన్నింటినీ డాక్యుమెంట్లతో సహా పిజిఆర్ఆర్ఎస్ పోర్టల్ కు అప్లోడ్ చేయాలన్నారు. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అనాలసిస్ రిపోర్టును క్షుణ్ణంగా అధ్యయనం చేసి గ్యాప్ ను సరి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యను సరైన రీతిలో పరిష్కరించకుండా ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించిన ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

# కమ్యూనిజం అజేయమైనది.

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర



బద్వేల్ మార్చి 10 పల్లె వెలుగు : కడప జిల్లా బద్వేల్ పట్టణం లోని జె.వి. భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా సమితి ఆధ్వర్యంలో రాజకీయ వైజ్ఞానిక శిక్షణ తరగతుల ను సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రారంభించారు. ఈ తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు వ్యవహరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన విప్లవకర ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సాయిధంతిక రాజకీయ లపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన రజాకారులను తరిమికొట్టి పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కానీ నేడు భారతదేశంలో అనేక సంస్కరణలో వచ్చాయని ఈ సంస్కరణలో పేదలను అభివృద్ధి పరచడంలో ఎంత మాత్రం ఉపయోగపడాలని లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు యొక్క ఆర్థిక సామాజిక స్థితిగతులపై ఎప్పటికప్పుడు మెలకువగా ఉంటూ గమనిస్తూ దేశ చరిత్రలో సమగ్ర అభివృద్ధిలో సమగ్ర అభివృద్ధిలోతమ వంతు పాత్ర వహించాలని అ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని తెలిపారు ప్రతి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు రాజకీయ సైద్ధాంతిగా అవగాహన కల్పించుకోవాలని లేకుంటే మతోన్మాదులను ఎదిరించలేమని నేడు కేంద్రంలో నియంతృత్వ పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా అండగా నిలబడటం సిగ్గుచేటు అన్నారు ఈ శిక్షణ తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ,పి .చంద్రశేఖర్ ఉపాధ్యాయుడు సావంత సుధాకర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా కార్యవర్గ సభ్యులు ఇమ్మానియేల్ పెంచలయ్య నాగేష్ విజయమ్మ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 122 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**



కర్నూలు పల్లె వెలుగు .కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 122 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) హైదరాబాదులో బిందు కన్సల్టెన్సీ పేరుతో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 60 వేలు తీసుకొని అశ్విని, సాయిక్రిష్ణ, హిమ బిందు కలిసి మోసం చేశారని కర్నూలు, లక్ష్మీ పురం కు చెందిన రమేష్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 2) డబ్బులు తీసుకొని ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయడం లేదని కర్నూలు, చిదంబరావు స్ట్రీట్ కు చెందిన హుస్సేన్ సాబ్ ఫిర్యాదు చేశారు. 3) కూమార్తె ఆస్తి కోసం వేధిస్తున్నదని న్యాయం చేయాలని కర్నూలు, ఫరీదా బేగం ఫిర్యాదు చేశారు.

4) తుంగభద్ర ఇండస్ట్రీ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ లిమిటెడ్ కర్నూలు, కల్లూరు పరిధిలో కొందరు వ్యక్తులు ఒక ఇంటికి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి , రిజిస్ట్రేషన్ చేశారని కర్నూలు, స్టాంటన్ పురం కు చెందిన సుజాత ఫిర్యాదు చేశారు. 5) నా పొలంలోకి రస్తా పోయే విధంగా చేసి నా పంటను కాపాడుకునే విధంగా న్యాయం చేయాలని దేవనకొండ మండలం, తెర్నెకల్లు గ్రామానికి చెందిన రంగస్వామి ఫిర్యాదు చేశారు. 6) అర్ధ రాత్రి దాటిన తర్వాత మా ట్రక్కు వాహనాల నుండి గుర్తు తెలియని వ్యక్తులు డిజీల్ దొంగలిస్తున్నారని న్యాయం చేయాలని కర్నూలు , కోత్తపేటకు చెందిన మునవర్ భాషా ఫిర్యాదు చేశారు.

7) మా నాన్న కు ఇద్దరు కుమారులం . మా నాన్న తెలుగు గంగ ప్రాజెక్టు లో పని చేస్తూ చనిపోయాడు. తర్వాత మా నాన్న సంతకంను మా అన్న ఫోర్జరీ చేసి నాకు తెలియకుండా మా నాన్న ఉద్యోగం పొందాడని న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన దేవనాయక్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

# పార్టీకోసం కష్టపడి పనిచేసిన నాయకులకు సముచిత స్థానం.

## సోము వీర్రాజు ఎం.ఎల్. సి.నియామకం పై హర్షం వ్యక్తం చేసిన నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు



నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు భారతీయ జనతా పార్టీని నమ్ముకొని కష్టపడి పనిచేసిన నాయకులకు అధిష్ఠానం సముచిత స్థానం కల్పిస్తుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అయిదు ఎం.ఎల్. సి స్థానాల్లో బిజెపి పార్టీ తరుపున సోము వీర్రాజు కు ఎం.ఎల్. సి.గా నియామకంపై నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీని నమ్ముకొని పనిచేసిన వారికి అధిష్ఠానం తగిన గుర్తింపు ఇస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఖాళీ అవుతున్న అయిదు స్థానాల్లో కూటమి ప్రభుత్వం లో మూడు ఎం.ఎల్. సి లు తెలుగుదేశం ,ఒక స్థానం జన సేన,మరో స్థానంలో బిజెపి కె కేటాయించడం జరిగిందన్నారు.బిజెపి పార్టీలో నాయకులు సైతం ఊహించని విధంగా పదవులు అదృష్టంగా వస్తాయని అన్నారు.పార్టీకి అంకిత భావంతో పని చేసిన వారికి తగిన గుర్తింపు వస్తుందని అన్నారు.బిజెపి పార్టీ నిబద్ధతతో కూడుకున్న పార్టీ కావడంతో నాయకులకు పదవుల అందలం ఎక్కుతారని అన్నారు.కొన్నేళ్లుగా పార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన సీనియర్ నాయకులు సోము వీర్రాజు కు ఎం.ఎల్.సి.పదవి రావడం హర్శించ దగ్గ విషయం అన్నారు.కార్యకర్తలతో ఆనందాన్ని పంచుకున్నారు.

# మైనార్టీ నాయకుడు జిలాన్ ను కలిసిన గుత్తి మండల ఇంచార్జ్



గుత్తి( అనంతపురం జిల్లా) మార్చ్ 10పల్లె వెలుగు గుత్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు టౌన్ బ్యాంక్ చైర్మన్ జీలన్ ను ఆయన నివాసం లో సోమవారం టీడీపీ గుత్తి మండల ఇంచార్జి మునురి ఈశ్వర్, స్థానిక టీడీపీ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కాబోయే స్థానిక ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేసి గుత్తి మరియు పలు గ్రామాలలో టిడిపి గెలుపు నకు కృషి చేయాలని తెలిపారు. గత ఒక్క కొన్ని రోజులుగా జిలాన్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు.

# మహిళల హక్కులే మానవ హక్కులు



కర్నూలు నంది పత్రిక......మహిళల హక్కులే మానవ హక్కులని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శనీయులని నంది విజయలక్ష్మీ అన్నారు. స్థానిక కర్నూలు జిల్లా బి క్యాంపు నందలి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఆధునిక భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడవ పట్టణ పోలీసు స్టేషను సి.ఐ.శేషయ్య మౌర్య హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ కంచర్ల హరిప్రసాద్ ప్రారంభించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, సి.ఐ. శేషయ్య ,మౌర్య హాస్పిటల్ డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, ఖధీరుల్లా, ప్రజా విద్యార్థి సంఘాల నాయకులు శేషఫణి, నక్కలమిట్ట శ్రీనివాసులు, భరత్ కుమార్ ఆచారి, ఆనంద్ బాబు,ఎరుకలి రాజు, యాట ఓబులేసు, రాంబాబు, పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.ఐ. శేషయ్య గారు మాట్లాడుతూ యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక పోరాటాలు చేస్తూనే సామాజిక సేవ చేయడం మంచి పరిణామం అని, ప్రజాసంఘాలు అందరూ కూడా మహిళా ఐక్య వేదికను ఆదర్శంగా తీసుకుని పోరాటాలతో పాటు సామాజిక సేవలో కూడా ముందు వుండాలని వారు తెలిపారు. డాక్టర్ కంచర్ల హరిప్రసాద్ మాట్లాడుతూ కొంత మంది చరిత్రను వక్రీకరిస్తున్నారని నేటి యువత వాస్తవ చరిత్ర తెలుసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం నంది విజయలక్ష్మి మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె అన్నారు. ఆమె దాదాపు 150 సంవత్సరాల క్రితం భయంకరమైన ప్లేగు వ్యాధి బారిన పడిన రోగులకు తన ఇంటిని హాస్పిటల్ కి మార్చి తానే స్వయంగా చికిత్స అందించి రోగులకు సేవ చేస్తూ అదే ప్లేగు వ్యాధితో మరణించిన గొప్ప మానవతావాది ఇతర సామాజిక సమస్యల గురించి మహిళలను చైతన్య పరచడానికి 1852 సంవత్సరములో సేవామండలి అను మహిళా సంఘాన్ని స్థాపించి మహిళల హక్కులు, సాధికారత కోసం సావిత్రిబాయి పూలే గారు కృషి చేశారు. మహిళల హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించిన సావిత్రిబాయి పూలే యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక కు ఆదర్శమని ఆమె అన్నారు. అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి, పట్నం కాన్సీరామ్, ఖధీరుల్లా, పగడాల ఆనంద్ బాబు, భరత్ కుమార్ ఆచారి, కళ్యాణి,ఎరుకలి రాజు, కటికే భాను, తాటికొండ సుంకమ్మ, సరస్వతి, లిఖిత్, నరసింహ, ఇక్బాల్ భాష, షఫీవుల్లా,శ్రీకాంత్, హరికృష్ణ,రాము, చిరంజీవి,లోకేశ్వర రెడ్డి, మేఘనాథ ఆచారి, గల్లా రవికుమార్, తదితరులు రక్తదానం చేయడం జరిగింది. మహిళా ఐక్య వేదిక సభ్యులు మరియు విద్యార్థులు స్థానిక ప్రజలు ఉచిత శిబిరంలో పాల్గొని కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులందరూ పాల్గొన్నారు .

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయండి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. మార్చి 10. పల్లె వెలుగు :స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాను ప్లాస్టిక్ రహిత నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో అర్జీల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో జిల్లాను ముందంజలో ఉంచడంతోపాటు ప్లాస్టిక్ రహిత నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. దూరదృష్టితో ప్రభుత్వం స్వచ్ఛంద కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ... ప్రతి శాఖకు లాగిన్ ఇచ్చి సదరు కార్యక్రమాలను నిర్వహించి అప్లోడ్ చేయడంలో ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. సచివాలయ సిబ్బంది చేపట్టిన సర్వేల్లో అర్బన్ ప్రాంతాలలోనే అధిక శాతం పెండింగ్లో ఉందని మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్ సర్వేను పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 15వ తేదిన జరిగే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో కలెక్టరేట్ మొత్తం ప్లాస్టిక్ ను బ్యాన్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ కార్యాలయంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. శని, ఆది వారాల్లో ప్రజా ప్రతినిధులు గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతోందని సదరు అర్జీలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వేసవి కాలాన్ని దృష్టలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ప్రభుత్వం పిజి ఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తిచేసేలా ఆదే శించిందన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు కూడా గుర్తించని చిన్న చిన్న అంశాలను కూడా గుర్తించి గ్రీవెన్స్ నెంబరు తో సహా సహా గ్రూపులో ముఖ్యమంత్రి కార్యదర్శి పోస్ట్ చేయడం జరుగుతోందని...ప్రభుత్వం లక్ష్యాలను గుర్తురి కి గుర్తెరిగి అందుకనుగుణంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



# ప్రైవేట్ విద్యా సంస్థలపై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలి.

## ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్.

**బేతంచెర్ల మార్చి 10 పల్లె వెలుగు** స్థానిక బేతంచెర్ల మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు జీవో నెం-1 ని,తుంగలో తొక్కిన ప్రైవేట్ పాఠశాలలయాజమాన్యాలు,మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పట్టించుకోని విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి, వారం రోజుల లోగా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. మండల పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో ఫజల్ రెహమాన్ కు ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్సమస్యలతో కూడిన వినతిపత్రంను,సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యన్న ఉదయ్ కుమార్ మాట్లాడుతూ బేతంచెర్ల మండలంలో సుమారు 16 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. అందులో కొన్ని పాఠశాలల్లో కనీసం ప్రభుత్వ అనుమతి మరియు ప్రభుత్వ గుర్తింపు లేకుండా,మౌలిక సదుపాయాలు లేకుండా, ప్రభుత్వ జీవో నెంబర్ 1ని తుంగలో తొక్కీ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలను నిర్వహిస్తున్నారు. ఇటు మండల అటు డివిజన్, రీజినల్ జిల్లా మరియు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విద్యాశాఖ అధికారులు సహితం పాఠశాలలను తనిఖీ నిర్వహించకుండా ఉండడమే ప్రైవేట్ పాఠశాలల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అని అన్నారు. ప్రభుత్వ అనుమతి మరియు ప్రభుత్వ గుర్తింపు లేకుండా నిర్వహణలో ఒక ప్రైవేట్ పాఠశాల, ప్రభుత్వ అనుమతి లేకుండా మరియు గుర్తింపు లేకుండా అనధికారికంగా నిర్వహిస్తున్న పట్టణంలోని అత్యధికంగా విద్యార్థులు ఉన్న ఒక పాఠశాల ప్రభుత్వ నిబంధనల ప్రకారం పలు




పాఠశాలల్లో విద్యార్థులకు ఆటస్థలం మరియు అదేవిధంగా రోడ్డు దాటేందుకు జీబ్రా క్రాసింగ్ కూడా లేదు. గత కొన్ని సంవత్సరాల నుండి కనీసం ప్రభుత్వ అనుమతులు లేకుండా అప్పర్ ప్రైమరీ వరకు మాత్రమే అనుమతులు కలిగి ఉండి అనధికారికంగా 8, 9 ,10 తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలు,ఉన్నత విద్యార్థుల తరగతుల నిర్వహణ కొన్ని అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు లేకుండా నిర్వహిస్తున్నారు. సంబంధిత విద్యార్థులను ప్రభుత్వ అనుమతి, గుర్తింపు పొంది ఉన్న పాఠశాలలో ఆన్లైన్లో హాజరు వేయించుకోవడం, పబ్లిక్ పరీక్షలకు సహితం ఈ అప్పర్ ప్రైమరీ పాఠశాలల యాజమాన్యం హాజరు కావడం అన్ని తామై పనులు చేయడం గమనార్హం.ఈ వాస్తవ విషయాలు గత కొన్ని సంవత్సరాల నుండి తెలిసిన ఇటు మండల విద్యాశాఖ అధికారులు అటు డివిజనల్ విద్యాధికారులు, రీజినల్ అధికారులు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు సైతం ప్రైవేటు పాఠశాలలకు దాసోహం అయ్యారు. గతంలో ఎన్నో మార్లు మౌఖికంగా రాతపూర్వకంగా సాక్షాత్తు పత్రికల ద్వారా వాస్తవ విషయాలు తెలిసిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు.ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు వెంటనే స్పందించకపోతే డోన్ ఉప విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి ,జిల్లా ,కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళతామని,అదే విధంగా ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ మండల నాయకులు భాస్కర్ శేఖర్ నారాయణరెడ్డి చందు సాగర్, మహేష్ సాయి హేమంత్,వసంత్ కుమార్, సుభాష్, సూర్య రాజు, వెంకీ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం.



**బేతంచెర్ల మార్చి 10 పల్లె వెలుగు** ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా యోగి ప్రబోధానంద యోగ పీఠం స్థాపించిన శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి రచించినటు వంటి 100 ఆధ్యాత్మిక రచనలను త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం బే తం చర్ల మండలం లోని బైనపల్లె గ్రామం లో ఇంటింటా పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రచారం చేయడం జరిగింది.ఫాల్గుణ పౌర్ణమి %డ% హెూలీ పూర్ణిమ పండుగ పై అవగాహన కల్పించడం జరిగింది ఫాల్గుణ మాసం పౌర్ణమి విశిష్టతపై -సృష్టి ఆది లోనే ఆకాశవాణిగా ఆదిత్యునికి బోధచేయబడిన అదే గీతా సారమునే,తిరిగి ద్వాపరమున భగవానుడైన, శ్రీ కృష్ణుడు, భక్తుడైన అర్జునునికి గీతోపదేశం చేయుచూ, జీవుణ్ణి అజ్ఞానములో బంధించునవైన గుణత్రయములను మాయగా పోల్చి,మిత్రారిషడ్వర్గాలను పూర్తిగా నియంత్రించుకోమని, నిస్త్రైగుణ్యుడవు కమ్మని హితవు పలికాడు.అలా,భగవానుని గీతోపదేశమును పొంది, సంపూర్ణ గుణహరుడైన భక్తుడే ఆ ఫల్గుణుడు.అందుకే అర్జునుని గుర్తుకొరకు ఫల్గుణాఅని అంటాము. (పండుగా మారడం అంటే గుణముల ధ్యాస పూర్తిగా వదిలిన వాడు అని అర్థం). జ్ఞానం లో సంపూర్ణం అయినప్పుడు ఆ స్థితిని పూర్ణిమ అనవచ్చు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- మిడుతూరు కమిటీఅధ్యక్షులుకె.రామచంద్రుడు ,గోకారి ,శ్రీను,సుబ్బలక్ష్మి,సుజాత, హైమవతి,రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపించిన మధ్యాహ్న భోజన పథకం-లింగాలనాగరాజు



**పాములపాడు మార్చి 10 పల్లె వెలుగు:**-పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత లోపించిందని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాములపాడు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకాన్నీ 12:30 గంటల సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిఎంసి మెంబర్ మాట్లాడుతూ అన్నం చితికిపోయి విద్యార్థులు తినలేక పోతున్నారని కొంతమంది విద్యార్థులు ఇంటి నుండి క్యారియర్లు తెచ్చుకుంటున్నారన్నారు. మెను ప్రకారం కోడిగుడ్లు దాదాపుగా 50 గుడ్లు మిగిలాయని ఆరా తీయగా వంట ఏజెన్సీ వారు మరియు అధ్యాపకులు ముస్లిం పిల్లలు తినడం లేదని సమాధానం ఇచ్చారు. ముస్లిం పిల్లల పేరు మీద గుడ్లు ఎందుకు ఇస్తున్నారని అవి ఎక్కడ పోతున్నాయని ఆయన ప్రశ్నించారు. గతంలో డీఈఓ కూడా వంట ఏజెన్సీపై వంటలు బాగాలేవని అసహనం వ్యక్తం చేయడం జరిగింది.ఇప్పటికీ మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యత పాటించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు దీనికంతటి కారణం ఎంఈఓ పరివేక్షణ లేకపోవడమేనని ఆయన అన్నారు.

ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

## ఎస్ఎస్ సి హాల్ టికెట్స్ మెటీరియల్ అందజేత.



**బేతంచెర్ల మార్చి 10 పల్లె వెలుగు:** బేతంచెర్ల పట్టణంలోగల శ్రీ భాగ్యోదయ హై స్కూల్ లో 10 వ తరగతి రెగ్యులర్ గా చదువుతున్న 28 మంది విద్యార్థులకు హాల్ టికెట్స్ తో కర్నూలు ఎస్ఆర్ కాలేజీ పిఆర్వో మోహన్ అందించిన మెటీరియల్స్ సోమవారం శ్రీ భాగ్యోదయ హై స్కూల్ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని స్కూల్ చైర్మన్ కానాల నాగలక్ష్మి దేవి తెలియజేశారు.

## స్త్రీ విద్య అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే. డివైఎఫ్ఐ




**కడప పల్లె వెలుగు: మార్చి :** సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమూర్తిని స్త్రీ అభ్యున్నతకై కృషి చేసిందని మహిళామృతులకు సావిత్రిబాయి పూలే ఆదర్శ మూర్తి అని మహిళలు హక్కుల కోసం పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ తెలిపారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కడపలో స్థానిక కోటిరెడ్డి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ నందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జనవరి3 1831 లో జన్మించి మార్చి10 1897లో పూణేలో మరణించింది అన్నారు .ఆమె భర్త గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. దేశంలో మహిళలకు మొదటి పాఠశాల నిర్మించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే ఒక భారతీయ ఉపాధ్యాయురాలు సామాజిక సంస్కర్త భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. మహారాష్ట్రలో జ్యోతిబాపూలేతో కలిసి భారత దేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమెకిలక పాత్ర పోషించిం దన్నారు. ఆమెను భారతదేశ స్త్రీవాదన ఉద్యమానికి మార్గదర్శకరాలిగా భావిస్తారన్నారు.కులం మరియు లింగం ఆధారంగా ప్రజలపై వివేక్షత మరియు అన్యాయమైన ప్రవర్తనను రద్దు చేయడానికి ఆమె ఎంతో కృషి చేసిందన్నారు. అటువంటి గొప్ప మహిళామూర్తి అయిన సావిత్రిబాయి పూలే ని స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కానీ నేడు దేశంలో మహిళలు,స్త్రీ లు చదువు కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా దూరం అవుతున్నారు అన్నారు.నిత్యం దాడులు,అత్యాచారాలు దేశంలో ఎక్కువ అయ్యాయని మహిళలకు రక్షణ కరువైందని అన్నారు.బలమైన చట్టాలు వున్నప్పుడే దోషులకు శిక్షలు పడినప్పుడే మహిళలపై దాడులు,అత్యాచారాలు తగ్గుతాయని అన్నారు.మహిళలు ఉన్నత చదువులు చదివి మార్గదర్శకులు అవ్వాలని దానికి ప్రభుత్వాల సహకారాలు వుండాలని అన్నారు.హక్కుల కోసం మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకుని నిలువ చేయండి...

### వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్.



**కర్నూలు , పల్లె వెలుగు:**...ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టుకొని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ నీటిని ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకొనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దేశంలోని కొన్ని ప్రాంతాల కలెక్టర్ల పనితీరును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రొత్తగా ఏమి చేస్తున్నారు తెలుసుకుని సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వారు చేసిన వాటిని ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేసే విధంగా చర్యలు ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులు , పారిశ్రామికవేత్తల ఆర్థిక సహాయం మరియు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కర్మభూమి , మాతృభూమి కే లియే కుచ్ కర్నా హై " అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోరిక మేరకు జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ... మీ మీ పరిధిలో జరుగుతున్న జల్ సంచై , జన్ భాగిదారి పనులు చేయవలసిందిగా ఆదేశించారు. జరుగుతున్న పనుల వివరాలు మరియు జరిగిన పనుల వివరాలు యాప్ లో అప్లోడ్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా పిడి డ్వామా కు ... ఫారం పాండ్స్ , డగౌట్ పాండ్స్ , చెక్ డామ్ లు, అమృత సరోవర్, పర్కులేషన్ ట్యాంకులు, తదితర పనుల వివరాల నివేదిక కలెక్టర్ కు అందచేయవలసిందిగా ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని... బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ , కమ్యూనిటీ సోక్ పిట్ తదితర పనుల వివరాల నివేదిక కలెక్టర్ కు అందచేయవలసిందిగా ఆదేశించారు.ఎస్ఈ ఇరిగేషన్ ను... చెరువులు , మైనర్ డామ్ ల పునరుద్ధరణకు చేపడుతున్న పనుల తదితర వివరాల నివేదిక కలెక్టర్ కు అందచేయవలసిందిగా ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి , ఆర్డబ్లుఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు , పి. డి. డ్వామా వెంకటరమణయ్య ,ఇరిగేషన్ ఎస్ఈ ద్వా రకనాథ్ రెడ్డి, డి డి. గ్రౌండ్ వాటర్ శ్రీనివాసా రావు పాల్గొన్నారు.




## ఈ పంట ముసాయిదా జాబితా ప్రదర్శన...

**పల్లె వెలుగు:. వెలుగోడు :** రబి సీజన్కు సంబంధించి వెలుగోడు మండలంలో 3707 మంది రైతులు 10,890 ఎకరాల్లో పంటల సాగుకు సంబంధించి ఈ-పంట నమోదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. స్థానిక రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించిన ఈ-పంట ముసాయిదా జాబితాను ఏవో పవన్ పరిశీలించి, వారు మాట్లాడుతూ.. ఈ-పంట ముసాయిదా జాబితా తనిఖీ నిమిత్తం మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో ఈనెల 20వ తేదీ వరకు ప్రచురించనున్నట్లు తెలిపారు. రైతులు జాబితాను పరిశీలించి రైతు పేరు, విస్తీర్ణం, పంట, నీటి వసతి ఇతర ఏమైన పొరపాట్లు ఉంటే గ్రీవెన్స్ రూపంలో అర్జీ అందజేసి రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి సరిచేసుకోవాలని తెలిపారు. రైతులకు ఇచ్చే చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేర్పులు మార్పుల తర్వాత ఈనెల 22వ తారీఖున ప్రచురించే జాబితాల్లో ఎటువంటి సవరణలు చేయబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగమణి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నందవరం మోడల్ స్కూల్ విద్యార్థుల ఉధారమైన సహాయం

### అనాధ పిల్లలకు చేయూత.



**మర్రిపాడు మార్చి 10 పల్లె వెలుగు:** ఏపీ మోడల్ స్కూల్ నందవరం విద్యార్థులు వారి ప్రిన్స్ పాల్ లక్ష్మీ నారాయణ సహకారంతో నెల్లూరులోని జనహిత వాత్సల్య ఫౌండేషన్కు 25000/- రూపాయలు విరాళంగా అందించి, ఉదారతను మరియు మానవీయతను చాటుకున్నారు. విద్యార్థుల ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అయినటువంటి సి హెచ్ కళావాణి విద్యార్థుల్లో సానుభూతిని మరియు మానవీయతను పెంపొందించేందుకు, తాము పొందిన పాకెట్ మనీ లో కొంత భాగాన్ని పొదుపుగా ఉంచి అనాధ పిల్లలకు సహాయం చేయాలని ప్రేరేపించారు ఈ ఆలోచనను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా స్వీకరించి తన తల్లిదండ్రులతో పంచు కున్నారు తల్లిదండ్రులు కూడా దీనికి పూర్తి మద్దతునిస్తూ తమ పిల్లల్లో మంచితనాన్ని సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ప్రోత్సహించారు పాఠశాల అధ్యాపక వర్గం కూడా ఈ మంచి కార్యక్రమానికి తమ సహా యాన్ని అందించగా సరసా శ్రీనివాస్ కుమార్ ప్రత్యేకంగా ప్రధాన పాత్ర పోషించారు ఈ హృదయపూర్వక విరాళం విద్యార్థుల్లో ఉన్న సానుభూతి మానవీయత సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న ప్రయత్నాలు కూడా సమాజంలో గొప్ప మార్పులను తీసుకు రాగలవని ఈ ఉదాహరణ స్పష్టంగా నిరూపిస్తోంది.




## నంద్యాల బస్టాండ్ లో ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఆందోళన




**నంద్యాల రూరల్, మార్చి 10 పల్లె వెలుగు:.....** 2014 కంటే ముందు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగస్తులకు సామాజిక పింఛన్ ఇవ్వాలంటూ డిమాండ్ రిటైర్డ్ ఉద్యోగస్తుల ఆధార్ కార్డులను ఆన్లైన్లో కొట్టగానే ఎంప్లాయిస్ అని చూపిస్తుందని మరి ఏ పింఛన్ రావట్లేదని ఆవేదన వ్యక్తం చేసిన ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఈపీఎఫ్ పెన్షన్ 1400 నుంచి 2వేలు రావడంతో తమ జీవనోపాధి గడవట్లేదని ఆందోళన చెందుతున్న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగస్తులు గత ప్రభుత్వనికి ఎన్నిసార్లు డిమాండ్ చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసిన రిటైర్డ్ ఉద్యోగస్తులు ఈ ప్రభుత్వమైనా సామాజిక పింఛన్ కల్పించి తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు

## మద్దిలేటయ్యలో 108 గోవులతో గోశాల నిర్వహణ.

### శ్రీ మద్దులేటీ స్వామిదేవాలయం ఈ వో ఎం. రామాంజనేయులు

**బేతంచెర్ల మార్చి 10 పల్లె వెలుగు:.** బేతంచెర్ల మండలఆర్ ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీమద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ పరిధిలో, 180 గోవులతో, గోశాల నిర్వహించ బడుచున్నది. రాబోవు వేసవి కాలం వలన గోవుల మేతకు కొద్దిగా ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉన్నది .కావున భక్తులను ముందు జాగ్రత్తగా, గోవులకు, గ్రాసం అనగా వరిగడ్డి, మొక్కజొన్న గడ్డి, పచ్చి గడ్డి,దాణ,వరి పొట్టు మొదలగునవి గోవులకు దానం చేసి,ఆ గోమాత ఆశీస్సులు పొందవలెనని ఉప కమిషనర్ మరియు శ్రీ మద్దులేటీ దేవస్థానం కార్య నిర్వాహణాధికారి ఎం. రామాంజనేయులు భక్తులను కోరడమైనది.



## పాములపాడు లో ఉచిత వైద్య శిబిరం-బిజెపి

**- మెడికల్,ఆయుర్వేదిక్- ఉచిత వైద్య శిబిరం**

**- కంటి, అల్తాఫ్ ఆర్థో/న్యూరో ఫిజియోథెరఫి, డెంటల్ చికిత్సలు**



**పాములపాడు మార్చి 10 పల్లె వెలుగు:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాములపాడులో ప్రముఖ మహిళలకు సన్మానం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా, మండల కేంద్రమైన పాములపాడులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ మహిళలకు సన్మానాలు చేయబడునని బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా మెడిసిన్, అలోపతి చికిత్స తో పాటు కండరాల, నరాలు చికిత్సలు మరియు కంటి, పళ్ళు చికిత్సలు కూడా ఉచితంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కావున మండల ప్రజలు ఎవరైనా ఈ ఉచిత చికిత్సలో పాల్గొని వైద్యం చేపించుకోవాల్సిందిగా కోరారు.

## పి జి ఆర్ ఎస్ లో ప్రజలు అందజేసిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.



**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 10 పల్లె వెలుగు:** ✓ సోమవారం జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా గత నెల రోజులుగా పి జి ఆర్ ఎస్ తాత్కాలికంగా నిలుపుదల చేసినందున, ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అర్జీదారులు జిల్లా కలెక్టరేట్ కు చేరుకుని అర్జీలను సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన సమస్యల అర్జీలను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కారం చేయాలని తహశీల్దార్లును ఆదేశించారు. తహశీల్దార్లు ప్రతి అర్జీని పరిశీలించి ఎండార్స్మెంట్లను ఇవ్వాలన్నారు. సంబంధిత ఆర్డీఓలు వారి పరిధిలోని మండలాలలో పర్యటించి ఎండార్స్మెంట్లను పరిశీలించాలని ఆర్డీఓలను ఆదేశించారు. రీ ఓపెన్ కి అవకాశం లేకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులు, పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీల పరిష్కారానికి తహశీల్దార్లు వ్యక్తిగతంగా మండల పరిధిలో పర్యటించి అర్జీదారుల వద్ద సరైన పత్రాలను పొందడానికి నోటీసులు అందజేయాలన్నారు. ఈరోజు నిర్వహించిన పి జీ ఆర్ ఎస్ కు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 367 అర్జీలు స్వీకరించడం జరిగినదని కలెక్టర్ తెలిపారు. వాటిలో కొన్ని ఫిర్యాదులు ఈ విధంగా ఉన్నాయి భీమవరం మండలం కొవ్వాడ అన్నవరం నుండి ఆలామంద్ర ఏసుమణి మేము భార్యా భర్తల ఇద్దరము దివ్యాంగులము మాకు ఇద్దరు ఆడపిల్లలు నాకు గొంతులో కణితి ఉంది డాక్టర్లు ఆపరేషన్ చేయాలని అన్నారు మా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఎన్టీఆర్ వైద్య కార్డును మంజూరు చేయాలని కోరారు. ఆకివీడు అమృత రావు కాలనీ స్మశాన వాటిక ఆక్రమణకు గురి అయినది చర్యలు తీసుకోవాలని శాల భాస్కరరావు ఫిర్యాదు చేశారు.భీమవరం మండలం తుందూరు గ్రామం నుండి ఆకుల వెంకటేశ్వర్లు, తన కుమార్తె కస్తూరి కృష్ణవేణి గొల్లవానితిప్ప తనను మోసం చేసి వేలిముద్రలు తీసుకుని ఆస్తి తన పేరున రాయించుకుని వృద్ధాప్యంలో ఉన్న తను చూడటం లేదని ఫిర్యాదు చేశారు తణుకు మండలం వేల్పూరు గ్రామం కొట్టి శ్రీనివాసరావు 59 సంవత్సరాలు మూగవాడును ఒంటరిగా జీవించుచున్నాను నా తల్లి వారసత్వం నుండి వచ్చిన చిన్న ఇల్లు తప్ప ఏ ఆధారము లేదు నాకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ నిలిపివేశారు. పరిశీలించి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు . యలమంచిలి మండలం ఏనుగువాని లంక పంచాయితీ పోలవరం గ్రామం నుండి ఇంజమూరి పుల్లయ్య నాగమణి దంపతులు పంచాయితీ గుమస్తా సుబ్బారావు పాస్ పుస్తకములు వచ్చాయి సంతకాలు పెట్టాలని నిరసరాసులమైన మమ్ములను మోసము చేసి వేలిముద్రలు తీసుకుని అక్రమముగా మాకు చెందిన భూమిని మా ఇంటి పక్కన ఉంటున్న వంపన వెంకట సుబ్బరాజుకు మా భూమి 54 సెంట్లు రాసి ఇచ్చినారు, మా భూమి మాకు ఇప్పించి చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, వయోవృద్ధుల ట్రిబునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం దగ్గర తాగుతే సీజ్ చేస్తామని...ఎన్ ఫోర్స్ మెంట్సీ సీఐ కృష్ణ



**జూపాడుబంగ్లా మార్చి 10 పల్లె వెలుగు:** మద్యం దుకాణం వద్దే కూర్చొని మద్యం ప్రియుడు తాగినట్లు ఫిర్యాదులు వస్తే మద్యం దుకాణాన్ని సీజ్ చేస్తామని ఎన్ఫోర్స్మెంట్ సీఐ కృష్ణ మద్యం దుకాణాల యజమానులను హెచ్చరించారు. జూపాడు బంగ్లా లోని రెండు మద్యం దుకాణాలను ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేశారు. దుకాణం ఆవరణలో మద్యం ప్రియుల కోసం ఉంచిన మాంసం దుకాణాన్ని కూల్ డ్రింక్ షాపులను తీసివేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే కూర్చొని తాగుతున్న మద్యం ప్రజలను అక్కడి నుంచి పంపించారు. ఈ వ్యవహారం పునరావృతమైతే దుకాణాన్ని సీజ్ చేస్తామని అన్నారు. లైసెన్సు కనపడకపోవడంతో దుకాణదారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అందరికీ కనిపించేలా మద్యం బాటిల్ల ధరలు లైసెన్సు కనపడేలా ఉండాలని సూచించారు. మండలంలోని పోతులపాడు గ్రామంలో బెల్టు దుకాణాలపై దాడి చేసి 12 మద్యం బాటిల్స్, పారుమంచాల గ్రామంలో ఓ వ్యక్తి వద్ద 20 లీటర్ల నాటు సారా పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూర్ ఎక్సైజ్ అధికారులు ఉన్నారు.

## జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025

**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 10 పల్లె వెలుగు:** పశ్చిమ గోదావరి మరియు ఏలూరు జిల్లాల స్థాయి "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025" నిర్వహించడానికి నోడల్ కాలేజీ గా డి.ఎన్.ఆర్. కళాశాలను కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఎన్నిక చేసినదని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సి నాగరాణి తెలియచేసారు. దీనికీ సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమములో డి.ఎన్.ఆర్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు శ్రీ ఎస్. అనిల్ దేవ్ గారు, శ్రీ కె. సోమయ్యగారు, ఈ భరత్ రాజు, పి.డి.ఆర్ సతీష్ పాల్గొన్నారు. పశ్చిమ గోదావరి మరియు ఏలూరు జిల్లాల నుండి యూత్ పార్లమెంట్ కార్యక్రమములో పాల్గొనవలసిన వారు 18 నుండి 25 సంవత్సరాలు పూర్తి అయిన వారు పాల్గొనవచ్చని ముందుగా ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా %ఎఎష్ఘుతీఫ్.స్త్రశీజ.ఱఅ% పోర్టల్ లో తమ పేర్లను నమెదు చేసుకొని, ఈ రెండు జిల్లాల వాళ్ళు మై భారత్ పోర్టల్ లో పశ్చిమ గోదావరి జిల్లాగా ఎంచుకోవలసినదిగా, రాజ్యాంగం ద్వారా గుర్తింపు పొందిన ఏ భాషలోనైనా "%ష్ఠ్రఁ ఒశీవం ఎఱఎంత్ దీష్ఘుతీఫ్ ఎముఖఅ్ శీ ఎశీబ%? అనే అంశం పై ఒక నిమిషం నిడివి కలిగిన వీడియోను వికిసిత్ భారత్ లింక్ లో అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి మరియు ఏలూరు జిల్లాలో నమోదు చేయించుకున్న వారిలో 150 మందిని స్క్రీనింగ్ చెసి వారికి డి.ఎన్.ఆర్ కళాశాలలో పోటీలు నిర్వహించి 10 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి పంపుతారు జిల్లా స్థాయి (పశ్చిమ గోదావరి మరియు ఏలూరు) పోటీలలో పాల్గొనేందుకు నమోదు కు చివరి తేదీ మార్చి నెల 16వ తేదీ, సమయం రాత్రి 11:59 నిముషాల వరకు ఉంటుంది. నమోదు ప్రక్రియలో సహాయం కొరకు 8179179899, 9441388058 సాయంత్రం 4:30 వరకు సంప్రదించాలని తెలిపారు



## నారిశక్తి పర్యావరణ హిత సైకిల్ పంపిణీ కార్యక్రమం



**కుప్పం పల్లె వెలుగు మార్చి 10 :** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలం వెలుగు కార్యాలయం వద్ద నిర్వహించిన సైకిల్ పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ విప్ డాక్టర్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం చిరు వ్యాపారస్తులకు పూల వ్యాపారి, పాల వ్యాపారి, కూరగాయల వ్యాపారి, ఇలాంటి వ్యాపారస్తులకు చేయూతగా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ నాయుడు , వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్ , జనార్దన్ రెడ్డి , ఎ ఎం సి యు మార్కెట్ వైస్ ఆర్ఎస్ నాగరాజు , కుప్పం నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈడుగా రమేష్ , ఆర్ఎస్ మనీ , పుష్ప నారాయణస్వామి, సరిత,శ్యామలమ్మ , అనసూయమ్మ , రూప , సుగుణమ్మ , కళావతి , ఏపీఎం శ్రీనివాస్ సీసీలు గోపీనాథ్, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, జ్యోతిలక్ష్మి, సంఘమిత్రలు సైకిల్ పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల పని ఒత్తిడి తగ్గించండి

**కల్లూరు ఎంపీడీవో కు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు**



**కర్నూలు పల్లె వెలుగు.** .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అందరు పంచాయతీ కార్యదర్శులు రాష్ట్రంలో ఉన్న అన్ని మండలాలలో గౌరవ ఎంపీడీవోల కు పని ఒత్తిడి భారం తగ్గించాలని వినతి పత్రం సమర్పించడం జరిగి నది. ఈ వినతిపత్రంలో ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు పలు సర్వేలో పాల్గొంటూ అదేవిధంగా సెలవు రోజులైనా సెకండ్ సాటర్డే ఆదివారంలో కూడా సర్వేలో పాల్గొంటూ మానసిక ఒత్తిడి గురవుతున్నారని గౌరవ ఎంపిడిఓ కి మరియు ఈవో పి ఆర్ డి కి ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ట్రెజరర్ శేషన్న తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంగనపాడు పంచాయతీ కార్యదర్శి ఎస్ శ్రావణ్ కుమార్ ,పర్ల పంచాయతీ కార్యదర్శి కె విజయ్ కుమార్ ,సల్కాపురం పంచాయతీ కార్యదర్శి చంద్ర కళావతి బాయి, మరియు యాపర్లపాడు పంచాయతీ కార్యదర్శి విశ్వతేజ మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

## ఇసుకపై రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చిత్రాలను అద్భుతంగా చిత్రీకరించిన పూరి ఆర్ట్స్



**కుప్పం పల్లె వెలుగు. మార్చి 10 :** టీం ఇండియా ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ విజేతగా నిలిచిన సందర్భంగా కుప్పం కళాకారుడు పురుషోత్తం పూరి ఆర్ట్స్ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్నేహ బంధాన్ని నేలపై ఇసుకతో వారి చిత్రాలను అద్భుతంగా చిత్రీకరించారు. టీమ్ విజేతగా గెలిచిన సందర్భంగా ఇరువురి ఫ్యాన్స్ కి ఈ చిత్రం అంకితం చేస్తున్నట్లు పురుషోత్తం తెలిపారు. ఇప్పుడు ఈ చిత్రం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## ఇఫ్తార్ విందు - చీరల పంపిణీ :



**పల్లె వెలుగు. వెలుగోడు :** పట్టణంలోని బాషానగర్ నందు దాతలు పిట్టల ఇబ్రహీం, పిట్టల నూరుల్లా ఆధ్వ ర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ తన వంశీకుల కుటుంబ సభ్యుల సహకా రం తో రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం 100 మంది అనాధ వితంతువులకు, మహిళలకు చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ మహమ్మద్ రఫీ, ముస్లింఐక్యవేదిక సయ్యద్నూరుల్లా, ఎస్డి పిఐకార్యదర్శి పిట్టల మహమ్మద్ షఫీ పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ప్రభుత్వ అధికారుల ద్వారా పెంచిన పింఛన్లు ఇంటి వద్దకే**

**-బనగానపల్లె తెలుగుదేశం పార్టీ మీడియా ప్రతినిధి కాత్రేడ్డి మల్లికార్జున్ రెడ్డి**



**బనగానపల్లె మార్చి 10 పల్లె వెలుగు.** గత ప్రభుత్వ అరాచక పాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు వివరించడం తప్పేంటి అని బనగానపల్లె తెలుగుదేశం పార్టీ మీడియా ప్రతినిధి కాత్రెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అతి కష్ట కాలాల్లో కూడా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలుపరచడం జరుగుచున్నదని ప్రతినెలా ఒకటో తారీకున ప్రభుత్వ అధికారుల ద్వారా ఇంటివద్దకే పింఛన్లను అందించడం జరుగుచున్నదని, గత ప్రభుత్వం లాగా సంవత్సరానికి కొంత పెంచి ప్రజలను మోసం చేయడం లేదని ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ నగదును అర్హులైన వారికి ఇవ్వడం జరుగుచున్నదన్నారు రాష్ట్ర పెద్దగా కుటుంబ పెద్దగా ప్రజలకు వాస్తవాలు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు వివరిస్తుంటే వైసీపీ నాయకులు తట్టుకోలేక కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ తమ తమ మనుగడను గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో అరాచక పాలన కు ప్రజలు విసిగి చెంది వైసీపీని 11 ఎమ్మెల్యే సీట్లకే పరిమితం చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో వాస్తవాలను గత ప్రభుత్వంలో టిడిపి పార్టీ సానుభూతిపరులు వివరిస్తే అక్రమ కేసులు వైసీపీ పార్టీకి చెందినవారు నమోదు చేయించడం జరిగిందని గుర్తు చేశారు

## కాంగ్రెస్‌తో సహా ఎవరితోనూ పొత్తు ఉండదు: ఢిల్లీ మాజీ సీఎం అతిశీ



గుజరాత్, గోవా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సహా ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని, తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిశీ స్పష్టం చేశారు. ఏ పార్టీతోనూ పొత్తులపై చర్చలు జరపలేదని ఆమె తేల్చి చెప్పారు. ఆమె గోవాలో మీడియాతో మాట్లాడుతూ, గోవా, గుజరాత్‌లలో తాము సొంతంగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నామని వెల్లడించారు. కూటమిగా పోటీ చేయడంపై ఇప్పటి వరకు ఎవరితోనూ చర్చించలేదన్నారు. 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గోవాలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ నుండి గెలిచిన 11 మందిలో ఎనిమిది మంది బీజేపీలో చేరారని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని తెలిపారు. తమ పార్టీ నుండి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే, వారు రెండు నెలలు కూడా ప్రతిపక్షంలో ఉండరని ప్రచారం చేశారని, కానీ వారు ఇప్పటికీ పార్టీలోనే ఉన్నారని పేర్కొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫార్మాస్యూటికల్ కళాశాల యాజమాన్యం...

**నిబంధనలకు వ్యతిరేకంగా పక్కనే బిఎస్సి నర్సింగ్ కళాశాల...**

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (%=ూ%) డిమాండ్...**




**ప్రొద్దుటూరు పల్లె వెలుగు: మార్చి :10** స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి (%వీ=ూ%) గంగయ్య గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, పొద్దుటూరు మండల పరిధిలోని పెద్ద శెట్టి పల్లె పంచాయతీలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫార్మాస్యూటికల్ కళాశాల ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్కడ ఉన్న గ్రూప్స్ కు సరిపడు బోధ నేతర సిబ్బంది లేకుండా అక్కడి విద్యార్థులతో క్లాసులు నిర్వహిస్తూ జూనియర్ క్లాసులు సీనియర్ విద్యార్థులతో క్లాసులు నిర్వహిస్తూ ఎటువంటి క్వాలిఫై లెక్చరర్స్ లేకుండా ధనార్జనే ధ్యేయంగా చేసుకొని కళాశాల నడుపుతూ విద్యార్థులను ప్రభుత్వాన్ని మోసం చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని అదేవిధంగా విద్యార్థుల దగ్గర అటెండెన్స్ ఫీజు అంటూ కడితేనే ఎగ్జామ్స్ రాపిస్తాం లేదంటే హాల్ టికెట్ ఇవ్వమని విద్యార్థులను బ్లాక్మెయిల్ చేస్తున్నారని వారు విమర్శించారు, ఈ కళాశాల బ్యాక్ సైడ్ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసుకొని ఎటువంటి బిల్డింగ్ అప్రూవల్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకొని ఎటువంటి ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు కల్పించకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఈ కళాశాల యజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేసి యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం...

## అపర భగీరథురాలు అఖిలప్రియ చొరవతో కేసుకి సాగునీరు



**దొర్నిపాడుమార్చి 10 పల్లె వెలుగు:** రబీలో రైతులు సాగుచేసిన పంటలకు సాగునీరులేక చేతికందే దశలోఎండిపోతుండడంతో అన్నదాతలకు తీరని ఆవేదన మిగిల్చిన సంఘటన పై అపర భగీరథురాలైన ఆర్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ స్పందించి జిల్లా ఇరిగేషన్ అధికారులతో అదేవిధంగా రాష్ట్ర నీటి పారుదల శాఖమంత్రి తో మాట్లాడి రైతులకు సాగునీరు అందించిన ఘనత అఖిలప్రియ దే అని ఆమెకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ లు బొబ్బూరి చిన్న వెంకటస్వామి ఏరువ ప్రసాదరెడ్డిలు అన్నారు ,దొర్నిపాడు 24వ లాకు వద్ద సోమవారంనీటి సరఫరానుచూసి రైతులు ఆనందంవ్యక్తం చేశారు ఈ సందర్భంగా డి ,ఈ రవీంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో కేసికొచ్చిన సాగునీరును రైతులందరూ సమన్వయంగా ఉంటూనీరువృధా కాకుండా చివరి ఆయకట్టు రైతులకు అందేలా కేసీ అధికారులకు సహకరించాలని ఆయన అన్నారు వంతుల వారీగా వచ్చిన నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన రైతులను కోరారు అనంతరం డిస్టిక్ చైర్మన్లు నీటి సంఘాల చైర్మన్లు ప్రసాద్ రెడ్డి చిన్న వెంకటస్వామి ఉయ్యాలవాడ కు చెందిన చైర్మన్ వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలిచేది భూమా కుటుంబము వారి వారసులేరని వారన్నారు రైతు పక్షపాతిగా రైతుల కోసం పోరాటాలు చేసి పండించిన పంటల కు గిట్టుబాటు ధరలు కల్పించి సాగునీరు అందించిన ఘనత భూమా కుటుంబ సభ్యుల కె చెందుతుందన్నారు, నాడు నేడు అన్నదాతలకు అండగా నిలిచేది భూమ కుటుంబమే అన్నారు, నాడు భూమా శోభా నాగిరెడ్డిలైతే నేడు అఖిలప్రియ ఆమె తమ్ముడు భూమా విఖ్యాత్ రెడ్డిలు అన్నారు సుంకేసుల నుండి నీటిని విడుదల చేయించారన్నారు ఈ కార్యక్రమంలో ఏఈ రంగారెడ్డి కేసి సూపర్వైజర్లు లస్కర్లు నీటి సంఘం చైర్మన్లు శివనాగిరెడ్డి ,నాయన గారి అచ్చమ్మ ,కుందూరు రాంరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ,లింగుట్ల నాయుడు శీను, సత్యం నారాయణ, గోపాల్ నాయుడు,రైతులు పాల్గొన్నారు



## 12 న చలో విజయవాడ జరిగే ఉపాధి కూలీల ధర్నాను జయప్రదం చేయండి

**మిడుతూర్ మార్చి 10 పల్లె వెలుగు** జాతీయ ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల పండుగ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి కూలీలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక నాయకుడులు పిలుపునిచ్చారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఏపీఓ కు ఓబులేష్, లింగస్వామి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఓబులేష్, లింగస్వామి మాట్లాడుతూ 8 వారాల నుండి ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు చెల్లించ లేదన్నారు. ప్రతివారం వేతనాలు చెల్లించాలని పని ప్రదేశంలో కార్మికులు వినియోగిస్తున్న పనిముట్లకు డబ్బులు ఇవ్వాలని మంచినీరు టెంట్లు మెడికల్ కిట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రోజుకు కనీస వేతనం రూ 600 ఇవ్వాలని 200 దినాలు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వర్యం చేయడానికి జాబ్ కార్డు తొలగించి పని లేకుండా చేయడం దారుణం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. చలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు



